

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శనివారం | 18 నవంబర్ 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- సండ్రను అధిక మెజార్టీతో గెలిపించండి
- ఎంపీ నామా నాగేశ్వరరావు


12లో...

దొరల పాలనకు చరమగీతం పాడుదాం
- వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే
- పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి


5లో...



పార్టీలు మారే వారికి బుద్ధి చెప్పండి

- పాలేరులో ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టులే
- సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం
- ప్రతి గ్రామంలోనూ నీరాజనాలు

నవతెలంగాణ- కూసుమంచి

"బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు డబ్బుల సంచులతో ధన బలం ఉందనే అహంతో, పాలేరు నియోజకవర్గంలో పోటీలో ఉన్నారు. వారు ప్రజలు వేసే ఓటును అంగడి సరుకుగా చూస్తున్నారు..డబ్బు ఇస్తే ప్రజలు వాళ్లే ఓట్లు వేస్తారని అభిప్రాయపడుతున్నారు. వాళ్లు గెలిచిన తర్వాత ఏ పార్టీకి అమ్ముడుపోవాలో అని ఇప్పుడే ఆలోచిస్తున్నారు. ఇలాంటి ధన రాజకీయాలను, డబ్బులు పంచి గెలుస్తామన్న నాయకులను ప్రజలు వ్యతిరేకించాలి. వారికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలి.. ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నీతి నిజాయితీగా పనిచేసే పార్టీలు ఎర్రజెండా పార్టీలు మాత్రమే. ప్రజా పోరాటాల్లో ముందుండి ప్రజల కోసం పనిచేసే వ్యక్తులను ప్రజలు ఎంచుకోవాలి" అని సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం మండలంలోని జుజ్జులరావుపేట, హట్యతండా, మల్లాయిగూడెం, రాజుతండా, తుమ్మల తండా, ఒంటిగుడిసె తండా, గోరీలపాడు తండా, చాంప్లతండా, భగవాన్ తండా, హిరమాన్ తండా, సంభాని నగర్ తండా గ్రామాల్లో తమ్మినేని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో తమ్మినేనికి జనం నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్, మండల ఇంచార్జీ బుగ్గవీటి సరళ, పార్టీ మండల కార్యదర్శి యడవెల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, మల్లెల సన్మంత్ రావు, తోటకూరి రాజు, ఎల్లంపల్లి అశోక్, జువ్వాజి శీను, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, మూడు గన్య నాయక్, చిలంచర్ల రాధాకృష్ణ, పందిరి వీరారెడ్డి, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి తుషాకుల లింగయ్య పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వాన్ని అంతమొందిస్తాం..



- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- భూ కబ్జాదారుడు రేగా : పొంగులేటి
- ఇసుక దందాలు కావాలా.. ప్రజా సేవకుడు కావాలా..
- పాయం వెంకటేశ్వర్లు
- కార్యకర్తలను ఉర్రూతలూగించిన ఎర్రజెండా పాట

నవతెలంగాణ-మణుగూరు

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరా, రాజీవ్ గాంధీ చేసిన అభివృద్ధి కనబడుతుందన్నారు. బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అంతమొందించి ప్రజా పరిపాలన ఏర్పాటు చేస్తామన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ దొరల పాలనలో దోచుకున్న ప్రజాధనాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు పంచుతామని చెప్పారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మెన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కబ్జాలు చేసే రేగా కావాలా.. అభివృద్ధి చేసే పాయం కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. అనంతరం పినపాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు మిగతా 3లో...

ఎల్బ్రోస్ పర్వతాన్ని అధిరోహించిన మోతీ కుమార్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ–పెనుబల్లి



ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం, విఎం బంజర్ గ్రామం నందు అభయా లయన్స్ క్లబ్ ఆఫ్ విఎం బంజర్, ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రష్యాలో గల ఎల్బ్రోస్ పర్వతాన్ని అధిరోహించిన మోతి కుమార్‌కు విఎం బంజర్ గ్రామం నందు హారతి పళ్లెంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అభయ లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్మన్ చలమాల నరసింహారావు మాట్లాడారు. నిరుపేద కుటుంబానికి చెందిన మోతీ కుమార్ ఈరోజు గొప్ప స్థాయికి వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. మోతి కుమార్‌కు లైన్స్ క్లబ్ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి బెజవాడ సాయి శేషు మాట్లాడుతూ మోతే కుమార్ గొప్ప స్థాయికి వెళ్లాలని అలాగే వచ్చే రోజుల్లో ఎవరెస్ట్ పర్వతాన్ని కూడా అధిరోహించి మిగతా 10లో...

ఎరుపెక్కిన ముదిగొండ

- పాలడుగు భాస్కర్ కు అపూర్వ స్వాగతం
- పూల వర్షం కురిపించిన ఎర్రసైన్యం

నవతెలంగాణ ముదిగొండ

సిపిఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచార ర్యాలీ ముదిగొండలో శుక్రవారం రాత్రి ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. ముదిగొండ వెంకటాపురం గ్రామాలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు, మహిళలు,ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యి ఎర్రజెండా సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ నాయకులు పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాయిబాబు పాల్గొని మాట్లాడారు.



కురిసే ఇళ్ళు కట్టినందుకు బీఆర్ఎస్‌కు ఓట్లేయాలా?

- కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ-ఖమ్మం

బీఆర్ఎస్ పార్టీ..కురిసే ఇళ్ళు కట్టినందుకు ఓట్లు వేయాలా అని కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు ప్రశ్నించారు. శుక్రవారం ఖమ్మంలోని టేకులపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ప్రాంత కాంగ్రెస్, టిడిపి, సిపిఐ, నాయకులు రడం సురేష్‌గౌడ్, సిహెచ్.విప్లవ కుమార్, మహమ్మద్, అనిల్, సమీరా, చాందిని, రాజు, కాజా, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ..కురిసే ఇళ్ళు కట్టినందుకు ఓట్లు వేయాలా అని, పోలీసులతో బెదిరించి నందుకు ఓట్లు వేయాలా రాజకీయాలు మర్యాదగా గౌరవంగా చేయాలని, చేసిన అభివృద్ధి పనులు చెప్పి ఓట్లు అడగాలి కానీ అరాచకంతో కాదు అన్నారు. అభివృద్ధి పనులు చేసినోళ్లకు ప్రజలు పూలు వేస్తారని, బెదిరించి ఓట్లు అడిగితే చెప్పులతో మహిళలు కొడతారని, డబుల్ బెడ్ రూం ఇళ్ళు కమీషన్ల కోసం నాసిరకం గా కట్టారని ఆరోపించారు. పోలీస్ బెదిరింపులు లేని, అవినీతి భూ కబ్జాలు లేని ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభకు హాజరుకానున్న పొలిట్ బ్యూరో సభ్యులు విజయరాఘవన్

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో రేపు (ఆదివారం) భారీ బహిరంగ సభ ఏర్పాటు నిర్వహించనున్నట్లు, ఈ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయరాఘవన్ హాజరవుతున్నట్లు ఆ పార్టీ పాలేరు ఇంచార్జ్ బండి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ సభకు మండలంలోని వామపక్ష శ్రేణులు, అభ్యుదయవాదులు, లౌకిక శక్తులు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ఓటమిభయంతోనే కార్పొరేటర్ల కొనుగోలు

కాంగ్రెస్ నాయకులపై మేయర్ విమర్శలు

నవతెలంగాణ- ఖమ్మం



ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు సంతలో పశువుల్లా బీఆర్ఎస్ కార్పొరేటర్లను కొనుగోలు చేస్తున్నారని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొద్దిమంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి వెళ్లినంత మాత్రాన బీఆర్ఎస్ బలం చెక్కు చెదరలేదని, ప్రజలంతా తమవైపే ఉన్నారని, ఆయా డివిజన్లలో ప్రజలు స్వచ్ఛందంగా పువ్వాడ అజయ్‌కు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు మాట్లాడుతూ తలలు తెగినా తాము పార్టీ మారమని, నిసిగ్గు రాజకీయాలు చూస్తుంటే రోతపుడుతుందన్నారు. తుమ్మల నాగేశ్వరరావుకు కాంగ్రెస్ క్యాడర్లైన నమ్మకంలేక బీఆర్ఎస్ కార్పొరేటర్లను సంతలో పశువుల్లా కొంటున్నారని ఆరోపించారు. స్థానికుడు కానప్పటికీ డిప్యూటీ మేయర్ పదవి ఇస్తే పార్టీ మారడం సిగ్గుచేటని, ఇష్టం లేకపోతే మారవచ్చు కాని ఇది సమయం కాదన్నారు. కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, పల్లా రోజ్లీనా, షేక్ మక్బూల్ మాట్లాడుతూ కొద్ది మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి వెళ్లినంత మాత్రాన అజయ్ కుమార్ గెలుపును ఆపలేరన్నారు. విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు నాగండ్ల కోటి, పసుమర్తి రాంమ్మోహన్, రాపర్తి శరత్, మదూరి ప్రసాద్ పాల్గొన్నారు.

సండ్ర తనయుల ప్రచారం

నవతెలంగాణ-పెనుబల్లి



పెనుబల్లి మండలం ఉప్పలచెలక గ్రామంలో బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య కుమారులు సండ్ర భార్గవ్, తేజలు గడపగడపకు తిరిగి బిఆర్ఎస్ మేనిఫెస్టో మరియు భవిష్యత్ తరాలకు బిఆర్ఎస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కారు గుర్తుపైన తమ అమూల్యమైన ఓటు వేసి సత్తుపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సండ్ర వెంకట వీరయ్యని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చక్కిలాల మోహన్‌రావు, లక్ష్మణరావు, ఎంపీపీ లక్ష్మినేని అలేఖ్య వినీల్, గద్దం పండు, గద్దం ప్రభాకర్, మంచాల మనోజ్, పింగళి మహేష్ బాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

నవతెలంగాణ-తల్లాడ

ప్రజా సమస్యలపై అవగాహన ఉండి ఆ సమస్యలను అసెంబ్లీలో మాట్లాడే సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతిని గెలిపించాలని కోరుతూ మండలంలో శుక్రవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. రంగంబంజర, మల్లారు తండా, గూడూరు గ్రామాలలో విస్తృత ప్రచారం నిరుఉవహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, సత్తెనపల్లి నరేష్, పులి వెంకట నరసయ్య, చల్లా నాగేశ్వరరావు, కళ్యాణం కృష్ణయ్య, కర్లకంత శ్రీను, లోకేశ్వరరావు తదితరులు ప్రచారం నిర్వహించారు.

బోనకల్ చెక్ పోస్ట్ వద్ద రూ.1.69 లక్షల సీజ్

నవతెలంగాణ-బోనకల్

ఆంధ్ర తెలంగాణ సరిహద్దులోనే బోనకల్ చెక్పోస్ట్ వద్ద ఎటువంటి అనుమతులు లేని ఇద్దరు వ్యక్తుల నుంచి ఒక లక్ష 69 వేల 500 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు బోనకల్ ఎస్సై బొల్లెద్దు సాయికుమార్ తెలిపారు. గుంటూరు నుంచి వత్సవాయి మీదుగా ఖమ్మం వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల వద్ద ఎటువంటి ఆధారాలు లేకుండా ఈ నగదును వాహనాలు తీసుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక వ్యక్తి వద్ద 88,500 రూపాయలు మరో వ్యక్తి వద్ద 81,000 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదును సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

నిజాయితీ కలిగిన అభ్యర్థికి ఓటేసి గెలిపించండి

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశాను
- సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ



నవతెలంగాణ-కామేపల్లి

నిజాయితీ కలిగిన అభ్యర్థిని ఓటేసి గెలిపించండి.. అండగా ఉండి సమస్యలను అసెంబ్లీలో వినిపించి పరిష్కారినికి కృషి చేస్తానని సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ అన్నారు. శుక్రవారం కామేపల్లి మండలంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రధాన కోడలలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు అండగా ఉంటూ పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కృషి చేశానని చెప్పారు. తమకు ఓటు వేసేందుకు ఓటర్లు అడుగడుగునా బ్రహ్మరథం పట్టి గెలిపించేందుకు మేము అందరం కష్టపడతామని తెలపడంతో గెలుపు ఖాయమని తెలిపారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో రైతులకు సాగునీరు కోసం ప్రాజెక్టులు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్టులను నిర్మించాలని ప్రభుత్వం పోరాటాలు చేసేందుకు తాము గెలిచిన వెంటనే కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు వింజం నాగభూషణం, కాటినేని కృష్ణమూర్తి, గుండా వెంకటరెడ్డి, బాధావత్ శ్రీను, అడప ఉపేందర్, ఉపతల వెంకన్న, ఏర్పుల శాంతయ్య, భాగం రామారావు తదితరులు పాల్గొన్నారు.

టూరిస్ట్‌లాగా మధిర వచ్చే భట్టికి తగిన గుణపాఠం చెప్పండి

- బీఆర్ఎస్ అభ్యర్థి కమల్ రాజు



నవ తెలంగాణ-బోనకల్

ఎన్నికల కోసమే టూరిస్టులాగా మధిర వచ్చే ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కకు ఈ ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి, అభివృద్ధి కోసం, ప్రజల మధ్యనే ఉంటున్న తనను గెలిపించాలని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు. మండల పరిధిలోని సీతానగరం, పెద్ద బీరవల్లి, జానకిపురం, నారాయణపురం, చిన్న బీరవల్లి, రావినూతల గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పొలిమేరలలో కమల్ రాజుకు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ మధిర ప్రజల కన్నా హైదరాబాద్ రాజకీయాలే భట్టి విక్రమార్కకు ముఖ్యమని అందుకే ఈసారి ఆయనను హైదరాబాద్‌కే పరిమితం చేద్దాం అన్నారు. బోనకల్ మండలం వ్యాప్తంగా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని ప్రకటించిన కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు ప్రతి ఇంటికి అందించిన కేసీఆర్ కి ఓటేసి మరొక్కసారి ఆశీర్వదించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జున్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్‌రావు, మాజీ జెడ్పీటిసి బానోత్ కొండ, నాయకులు రెడ్డిబోయిన ఉద్దండు, కరివేద సుధాకర్, సూర్యదేవర సుధాకర్ బాబు, కాకాని శ్రీనివాసరావు, కొమ్మినేని ఉపేందర్, ముడావత్ సైదా, కటారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టారాగమయి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తల్లాడ



తల్లాడ మండలంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మట్ట రాగమయి శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. మట్ట రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలోని అంశాలను అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే నూరు శాతం అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆడబిడ్డగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ త్యాగాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చేందుకు ప్రజ లందరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. మేనిఫెస్టోలోని ఆరు అంశాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కాప సుధాకర్, కటికి కిరణ్, ఎర్రి నరసింహారావు, తూము వెంకటనారాయణ, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, వీరారెడ్డి, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

100 శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం

తహసీల్దార్ సాంబశివుడు

నవతెలంగాణ-కల్లూరు

వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సాంబశివుడు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చెన్నూరుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ చేపట్టిన ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్‌ను అభినందించారు. అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ బైక్ ద్వారా, కరపత్రాలు ద్వారా మైకుతో ఫ్లే కార్డులతో జండాలతో తిరుగుతూ ప్రజలకు ఓటు విలువను తెలియజేస్తూ యాత్రను కొనసాగించుకున్నట్లు, ప్రతిరోజు ఉదయం సాయంత్రం, సెలవు రోజుల్లో ఈ యాత్రను జిల్లావ్యాప్తంగా కొనసాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

15 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో కాంగ్రెస్‌కు ఆ పార్టీ నేతలు శుక్రవారం భారీ షాక్ ఇచ్చారు. సీతానగరం గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల రాజు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌కు చెందిన 15 కుటుంబాలు గులాబీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరందరికీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధితో పాటుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి కమల్ రాజుకు ఈ ఎన్నికల్లో మద్దతుగా నిలిచేందుకే తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, కటారు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



దక్షిణాది విశ్వ విద్యాలయ క్రీడా పోటీలకు డీఆర్ఎస్ విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలోని డిఆర్ఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన కట్టకూరి శ్రావణి ఈనెల 15, 16 తేదీలలో వరంగల్ కాకతీయ విశ్వ విద్యాలయం లో జరిగిన వ్యక్తిగత కబడ్డీ ఎంపికలో అద్భుత ప్రతిభ కనబరిచి తమిళనాడులోని అళగప్ప విశ్వ విద్యాలయంలో జరిగే సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యింది. ప్రథమ సంవత్సరం చదువుతున్న శ్రావణిని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ వి. మోహన్‌రెడ్డి, చైర్పర్సన్ వి.శోభారెడ్డి, ప్రిన్సిపాల్ టి. నాగేశ్వర్‌రావు, ఏవో బి. వెంకటకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ వర ప్రసాద్, కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. ఆల్ ఇండియా పోటీలకు కూడా ఎంపిక అయ్యే విధంగా ప్రోత్సహించారు. తనను ప్రోత్సహిస్తున్న కళాశాల యాజమాన్యానికి శ్రావణి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలలో రాణించడమే తన లక్ష్యమని తన తల్లిదండ్రులు తనను ఉన్నత క్రీడాకారిణిగా చూడాలని తనను ప్రోత్సహిస్తున్నారని శ్రావణి తెలిపారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ట్రైకార్ మేనేజర్

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండల పరిధిలోని గొల్లగూడెం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ట్రైకార్ జనరల్ మేనేజర్ కె.శంకర్రావు శుక్రవారం సందర్శించారు. పాఠశాలలోని వసతి గృహం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని శంకర్‌రావు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, వార్డెన్ రమాకుమారి, ఏటీడీఓ తిరుమలరావు, ఏసీఎంఓ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరం

నవతెలంగాణ-వైరాటౌన్

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్త పిల్లల సహాయం కోసం శుక్రవారం వైరాలోని వాసవి కళ్యాణ మండపంలో "రక్తదానం శిబిరం" ఏర్పాటు చేశారు. రక్త దాతలు స్పందించి రక్త దానం చేయాలని, ఇతరులు కూడా రక్త దానం చేసేలా ప్రోత్సహించాలని, తలసేమియా బాధిత పిల్లలకు సహకారాన్ని అందించాలని, ప్రస్తుత ఎన్నికల సమయంలో రక్తం లభించక ప్రాణాలు కోల్పోతున్న తలసేమియా పిల్లలకు సహాయం చేయాలని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత విజ్ఞప్తి చేశారు. వివరాల కొరకు 8309633034ను సంప్రదించాలని పేర్కొన్నారు.

పోలింగ్ బూత్‌లు పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

మండలంలోని జలగంనగర్, తల్లంపాడు ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను కలెక్టర్ గౌతమ్ శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల కల్పన చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలింగ్ బూత్‌లల్లో టాయిలెట్స్, రన్నింగ్ వాటర్, ర్యాంప్, విద్యుత్తు సదుపాయం, లైట్లు, ఫ్యాన్స్ సౌకర్యాలను పరిశీలించారు. సీసీ కెమెరాల ఏర్పాటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ రాజేశ్వరీ, ఏఈఆర్డీ రామకృష్ణ ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని అంతమొదిస్తాం..

మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు అరాచకాల వలన ప్రజలు నష్టపోయారన్నారు. నియోజకవర్గ ఐదు సంవత్సరాలు వెనకకు నెట్టేయబడిందన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి బీఆర్ఎస్ పార్టీ మారినాడని అన్నారు. ఇసుక దందాలు కావాలా.. ప్రజా సేవకుడు కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే పోదెం వీరయ్య, జిల్లా నాయకులు బట్టా విజయ్‌గాంధీ, పోలెబోయిన శ్రీవాణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రోహిత్ చౌదరి, పోదెం వీరయ్య, టీపిసిసి సభ్యులు చందా సంతోష్ కుమార్, తాళ్లూరి చక్రవర్తి, డీసీసీబీ డైరెక్టర్ తోళ్లూరి బ్రహ్మయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పేరునాకి నవీన్, కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ కాటిబోయిన పినపాక కొర్స ఆనంద్, నియోజకవర్గం ఎన్నికల ఇన్చార్జ్ గురజాల గోపి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను ఉర్రూతలూగించిన ఎర్రజెండా పాట

రాహుల్ గాంధీ గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో మణుగూరులోని జూనియర్ కాలేజీకి చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. హెలికాప్టర్ అంబేద్కర్ సెంటర్‌కు రాగానే అదే సమయంలో సెంటర్‌లో ఏర్పాటు చేసిన డీజేలో ఎర్రజెండా ఎర్రజెండా అనే పాట రావడంతో పార్టీ శ్రేణులు ఉర్రూతలూగారు. ఒక్కసారిగా యువకులు కేరింతలు కొడుతూ డ్యాన్స్ చేశారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చారు.





కాంగ్రెస్‌లో చేరుతున్న డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ **శ్రీ గామాసు మహేష్,** తండ్రి: సత్యనారాయణ నివాసం ఇంటి నెం.4-144/1/ఎ, పొట్టి శ్రీరాములు రోడ్డు, అయ్యగారిపేట, సత్తుపల్లి టౌన్/మండలం, ఖమ్మం జిల్లా వారి సంజాయిషీ పొంది సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్ క్రింది షెడ్యూల్ ఆస్తిని సత్తుపల్లికి చెందిన మునగాల హనుమంతరావు గారివద్ద క్రయం పొంది, వారినుండి ఖమ్మం జిల్లా, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం లో 1వ పుస్తకం 1554/2021 నెంబరుగా, తేదీ: 31-05-2021వ తేదీన నా క్లయింట్ పేరుతో రిజిష్టరీ కాబడిన క్రయ దస్తావేజుకు లింకు దస్తావేజు అయిన గిఫ్టు డీడ్ నెం.1982/2008, తేదీ 15-06-2008, ఎస్ఆర్ఓ, సత్తుపల్లి ఒరిజినల్ దస్తావేజు నా క్లయింట్ జిరాక్స్ తీయించే నిమిత్తం ది.27-10-2023వ తేదీన సత్తుపల్లి బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఒక జిరాక్స్ సెంటర్‌కు తీసుకెళ్లినారు. తదుపరి నా క్లయింట్ ఇంటికి వెళ్లి తన బ్యాగులో చూడగా సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు కనిపించ లేదు. ఎంత వెతికిననూ కనిపించలేదు. సదరు పోగొట్టుకున్న దస్తావేజును నా క్లయింట్ లోగడ ఎప్పుడు ఎక్కడా అనగా జాతీయ బ్యాంకుల్లో కానీ, ప్రయివేట్ బ్యాంకుల్లో కానీ, ఫైనాన్స్ సంస్థల్లో కానీ ఎట్టి తనఖాలు కానీ, విక్రయాలు కానీ, ఇతర లావాదేవీలుకానీ జరిపియుండలేదు. ఇట్టి గిఫ్టు దస్తావేజు నెం. 1982/2008 ద్వారా ఎవరైననూ తనఖాలు, అగ్రిమెంట్లు, లీజు, తాకట్టు కానీ, కుదువ పెట్టడం కాని చేసి ఉన్నట్లు అయితే మీ యొక్క అభ్యంతరములు ఈ ప్రకటన వెలువడిన వారం రోజుల్లో ఈ క్రింది చిరునామాకు తగు ఆధారాలతో తెలియపరచ వలెను. షెడ్యూల్ ఆస్తి: ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మండలం, సబ్ రిజిస్ట్రార్, సత్తుపల్లి మున్సిపాలిటీ, అయ్యగారిపేట రెవెన్యూ దాఖలా ఇంటి నెం.4-132 కు సమీపములోగల నివేశన స్థలము సర్వే నెం. 122 మింజుమలే 162.5 చ.గ.లకు సరిహద్దులు:

తూర్పు: నగర పంచాయతీ రోడ్డు, ఆస్తికొలత: 34 అడుగులు, **దక్షిణం:** మహ్మద్ అలీగారి భూమి, ఆస్తి కొలత: 61 అడుగులు, **పడమర:** పూనెం సరోజిని గారి భూమి, ఆస్తి కొలత: 34 అడుగులు, **ఉత్తరం:** బట్టుపాటి లాలయ్య గారి భూమి, ఆస్తి కొలత: 61 అడుగులు

సుంకర లక్ష్మణరావు,
అడ్వకేట్, ఇంటి నెం. 6/6,
పొట్టి శ్రీరాములు వీధి, సత్తుపల్లి,
ఖమ్మం జిల్లా

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : YERRA SRIKANTH, **SUNDARAYYA BHAVAN, NSP COLONY, KHAMMAM - 507002.**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **KHAMMAM - 112**

I, YERRA SRIKANTH **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Addl JFCM, Khammam	223/2020 (PT VIDE CC 1760/20)	Pending	188, 269,270 IPC R/W SEC.3OF EPIDAMIC DISEASES ACT 1897
2	Addl JFCM, Khammam	225/2020 (PT VIDE CC 1761/20)	Pending	341, 188, 269, 270 IPC and sec.3 of Epidemic Diseases Act 1897 - PS: KHAMMAM 1T
3	Addl JFCM, Khammam	288/2020 (PT VIDE CC 3090/20)	Pending	341, 188, 269, 270 IPC and Sec.3 of Epidemic Diseases Act 1897 - PS: KHAMMAM 1T
4	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	298/2020 CHARGED ON 21.07.2020 CC NO.3063/2020 PT	Pending	188, 269, 270 IPC, SEC3 OF E.D. ACT 1897 – PS: KHAMMAM 2T
5	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	388/2020 CHARGED ON 23.03.2021 CC NO.918/2020 PT)	Pending	143, 188, 269, r/w 149 IPC SEC.3 OF E.D. ACT 1897 - PS: KHAMMAM 2T
6	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	475/2020 CHARGED ON 30.01.2021 CC NO.404/2020 PT)	Pending	143, 147, 447, 427, r/w 149 IPC. SEC 3 OF PDPP ACT - PS: KHAMMAM 2T
7	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	434/2018 CHARGED ON 15.12.2018 CC NO.72/2019 PT)	Pending	171G, r/w 34 IPC - PS:Khammam 2T
8	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	119/2017 (CASE IS PT VIDE CC NO.563/19)	Pending	501, 505 r/w 34 IPC - PS:Khammam 2T
9	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	453/2019 B/O ON 20.12.2019	Pending	151 Cr.PC
10	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	190/2008 BIND OVER	Pending	151 Cr.PC
11	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	392/2020 (B/O ON 09.08.2020,	Pending	151 Cr.PC - PS:Khammam 2T
12	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	565/2020 (B/O ON 10.12.2020,	Pending	151 Cr.PC - PS:Khammam 2T
13	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	379/2021 (B/O ON 02.09.2021,	Pending	151 Cr.PC - PS:Khammam 2T

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
YERRA SRIKANTH

పోరుబాటే సీపీఐ(ఎం) విజయబాట

- పారదర్శకతకు పేటెంట్ సీపీఐ(ఎం)
- రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్

నవతెలంగాణ-కారేపల్లి



పేదల సమస్యలపై పోరుబాటే సీపీఐ(ఎం) విజయబాట అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం గెలుపు కాంక్షిస్తూ ఇంటింట ప్రచారం నిర్వహించారు. సీపీఐ(ఎం) గెలుపు అవశ్యకతను వివరిస్తూ, భూక్యా వీరభద్రం పేదల కోసం చేసిన పోరాటాలు, ఎదుర్కొన్న నిర్భంధాలను తెల్పుతూ ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా మూడ్ శోభన్ మాట్లాడుతూ పారదర్శకత సీపీఐ(ఎం) పేటెంట్ హక్కు అని, వైరా నియోజవర్గంలో పేదల ఆకాంక్షకు అనుగుణంగా సంక్షేమం సాగాలంటే సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) గిరిజనుల సమస్యలపై రాజీ లేని పోరాటాలు సాగిస్తుందన్నారు. పోడుసాగుదారుల అండగాఉండి ఫారెస్టు నిర్బాంధాలను ఎదుర్కొని పోడు హక్కులు సాధించుకోగలిగామనే విషయం గుర్తించాలన్నారు. ఐదేండ్లు ప్రజాసమస్యలపు పట్టని నాయకులు ఎన్నికల సమయంలో ఓట్లను కొనుగోలు చేయటానికి ఎరవేస్తున్నారని, ప్రలోభాలకు లోనుకాకుండి నిఖార్సైన నేత భూక్యా వీరభద్రం గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాణిక్యారం, కారేపల్లిలో కార్యకర్తలు ఇంటింట ప్రచారాన్ని సాగించారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్, మండల కమిటీ సభ్యులు దాసరి మల్లయ్య, నాయకులు, తేజావత్ చందర్, ఇస్లావత్ చందర్, కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, ఎస్కె.బందేలి తదితరులు పాల్గొన్నారు.

కైకొండాయిగూడెంలో తమ్మినేని సంఘమిత్ర ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం

కైకొండయిగూడెంలో పాలేరు నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ వీరభద్రం తనయుడు సంఘమిత్ర శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేదలు, రైతులు వ్యవసాయ కార్మికుల సమస్యలపై పోరాడే వ్యక్తి తమ్మినేని వీరభద్రం అని ఆయన అన్నారు. అలాంటి వ్యక్తిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జోన్ కన్వీనర్ పొన్నెకంటి సంగయ్య, పార్టీ జోన్ కమిటీ సభ్యులు గద్దల పెంటయ్య, గద్దల జనార్దన్‌రావు, గద్దల రత్తమ్మ, గద్దల చెన్నప్ప, గద్దల వీరబాబు, గద్దల వీరబాబు, గద్దల కోటయ్య, గద్దల మేరీమాత, గద్దల ప్రతాపు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని గెలుపుకై ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని ఆ పార్టీ శ్రేణులు పలు గ్రామాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ఈవిఎంలో 5వ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) పోరాటాల ఫలితంగా సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, ఉరడీ సుదర్శన్‌రెడ్డి, పి.సంగయ్య, పి.మోహన్‌రావు, నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు, ఏటుకూరి ప్రసాదరావు, యామిని ఉపేందర్, పల్లె శ్రీనివాసరావు, కోటి శ్రీనివాసరావు, వరగాని మోహన్ రావు, పెంట్యాల నాగేశ్వరావు, పొన్నం వెంకటరమణ, యల్ది వెంకటరమణ, గురవయ్య, అద్దంకి తిరుమలయ్య, తాటి వెంకటేశ్వర్లు, మోరబోయిన పుల్లయ్య, పొన్నం మురళి, వట్టికోట నరేష్, చాంద్ పాషా, వీరభద్రం, పాషా, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మల్లు విక్రమాదిత్య ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర



మధిర మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు విక్రమాదిత్య శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటేసి మల్లు భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని, తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ పార్టీని అని మధిర ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, ఎర్రగుంట రమేష్, యన్నం కోటేశ్వరరావు, టీవీవీ రెడ్డి, రాజేందర్, కొమరంపల్లి చంటి, బెజ్జం శ్రీకాంత్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం


నవతెలంగాణ-ఎర్రుపాలెం

త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్కను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ మల్లు భట్టి విక్రమార్కకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు సూరంశెట్టి భాస్కరరావు, మల్లెల లక్ష్మణరావు, కడియం శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, బుర్రా నారాయణ, పాలిశెట్టి వెంకట్రావు, సూరంశెట్టి రాజేష్, కూరెళ్ల శంకర్, మెట్టు కృష్ణ, షేక్ తురబి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్

- మట్ట దయానంద్

నవతెలంగాణ-వేంసూరు



సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింది అంటే అది కాంగ్రెస్ టిడిపిల హయాంలోనే జరిగిందని, 9 సంవత్సరాలలో శాశ్వతమైన అభివృద్ధి ఎక్కడ లేదని మట్టా దయానంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబెద్కర్ విగ్రహం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎండి.ఫైజుద్దీన్ సొసైటీ అధ్యక్షులు తక్కెళ్ళపాటి గోపాలకృష్ణ, మాజీ సర్పంచులు మైసాక్షి వసంతరావు, దుగ్గిరాల అశోక్ , పుచ్చకాయల సోమిరెడ్డి, కాసర చంద్రశేఖర్‌రెడ్డి, గడిపర్తి శ్రీనివాసరావు అమెరికా సుబ్బారావు, ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?



- పొంగులేటిపై బీఆర్ఎస్ నాయకుల అవాకులు చవాకులు మానుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శాఖమూరి రమేష్

నవతెలంగాణ-నేలకొండపల్లి

పాలేరులో ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి హయాంలోనే జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధమా అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శాఖమూరి రమేష్ సవాల్ విసిరారు. శుక్రవారం స్థానిక పొంగులేటి ఎన్నికల కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా వల్ల అభివృద్ధి చేయలేక పోయానని చెప్పిన ఎమ్మెల్యే, ఎనిమిది వందల కోట్లు ఎప్పుడు తెచ్చారో ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గనికి ఎనిమిది వందల కోట్లు తీసుకొచ్చానని చెబుతున్న ఎమ్మెల్యే వాటితో ఏం పనులు చేసారో చెప్పాలన్నారు. వందల కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో చర్చించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికల ముందు తప్పుడు జీవోలు తెచ్చి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. మేజర్ గ్రామపంచాయతీకి 10 కోట్లు, ప్రతి గ్రామపంచాయతీకి 10 లక్షలు ఇస్తానన్న ముఖ్యమంత్రి ఎక్కడ ఇచ్చారో తేల్చాలన్నారు. ఐదు ఏళ్లు ఎమ్మెల్యేగా ఉండి గతంలో మొదలు పెట్టిన డబుల్ బెడ్ రూం లు ఎందుకు పూర్తి చేయలేక పోయావ్ అని ప్రశ్నించారు. శ్రీనివాసరెడ్డి గత 15 ఏళ్లుగా ఎంతో మందికి సాయం చేస్తూ ప్రజల మనసులను గెలుచుకున్నారన్నారు. శ్రీనివాస్ రెడ్డి నీలాగా ఎవరి దగ్గర డబ్బులు వసూలు చేయలేదని తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి ఏ ఊరు వెళ్లినా ప్రజలు నీరాజనం పడుతున్నారని చెప్పారు. అది చూసి భయపడి బీఆర్ఎస్ నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారని పేర్కొన్నారు. జరుగుతున్న పరిణామాలన్నింటిని పాలేరు ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. రేపు జరిగే ఎన్నికల్లో ప్రజలు శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ వజ్జా రమ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య, బొడ్డు పొందయ్య, చిలకల సీతారావమ్మ, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, మైస శంకర్, లక్కం ఏడుకొండలు, కుక్కల హనుమంతరావు, వంగవీటి నాగేశ్వరరావు, జర్రిపోతుల సత్యనారాయణ, సీతారాం సింగ్, గుండా బ్రహ్మం, మారుతి కోటి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల భారతి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు



సీపీఐ(ఎం) సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థి మాచర్ల భారతిని గెలిపించాలంటూ శుక్రవారం పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు. లక్ష్మీపురం, చంద్రుపట్ల, ఎర్రబోయినపల్లి, తాళ్లూరు వెంకటాపురం, తదితర గ్రామాల్లో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి అసెంబ్లీలో గళం ఇచ్చే వారికి ఓటు వేసి గెలిపించాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలు సమస్యల పరిష్కారం కరపత్రాలు పంపిణీ చేస్తూ, సత్తుపల్లి నియోజకవర్గంలో అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాచర్ల భారతికి సుత్తి కొడవలి నక్షత్రం పై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునురావు, సీపీఐ(ఎం) మండల కమిటీ కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, బట్టు నరసింహారావు, ముదిగొండ లంజయ్య, దోమతోటి పుల్లయ్య, సభావత్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తోట నాగేశ్వరరావును పరామర్శించిన నున్నా

నవతెలంగాణ-వైరాటౌన్



సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావును శుక్రవారం పరామర్శించారు. ఖమ్మంలోని వెంకటేశ్వర హాస్పిటల్ నందు తోట నాగేశ్వరరావు గుండె స్టంట్ ఆపరేషన్ చేయించుకున్నారు. నున్నా నాగేశ్వరరావు హాస్పిటల్‌కు వెళ్లి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

పాలేరు గడ్డపై సీపీఐ(ఎం) జెండా ఎగరాలి

నవతెలంగాణ-రఘునాథపాలెం

పాలేరు నియోజకవర్గం కామంచికల్ గ్రామపంచాయతీలో సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామంచికల్ జోన్ కన్వీనర్ పి.సంగయ్య, శాఖ సెక్రెటరీ అనంతనీ వీరయ్య, మండల కమిటీ సభ్యులు ప్రతాపనేనీ వెంకటేశ్వర్లు, చెరుకూరు మురళి, హనుమంతు శేషగిరి, ఉండేటి చిరంజీవి, జంగం లక్ష్మి, గండు లక్ష్మీనారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

- సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్ రమేష్


నవతెలంగాణ-చింతకాని



ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చింతకాని తహసీల్దార్ రమేష్ సూచించారు. శుక్రవారం ఎంపీపీ కోపూరి పూర్ణయ్య అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రమేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, అత్యధిక పోలింగ్ శాతం నమోదయ్యేలా మండలాన్ని అగ్రభాగాన నిలపాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పువ్వాడ సతీమణి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక త్రీ టౌన్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తన భర్త పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపు కోసం పువ్వాడ వసంత లక్ష్మీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర ప్రజల అవసరాలు తీర్చి ఖమ్మంని ఇంత అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ కే తమ ఓటు వేసి మళ్ళీ గెలిపించి.. హ్యాట్రిక్ విజయాని అందించాలని ఆమె కోరారు.

సాగర్ జలాలు విడుదలకు అధికారుల హామీ

రైతు ఉద్యమం తాత్కాలిక విరమణ

నవతెలంగాణ-వైరా

వైరా రిజర్వాయర్‌కు సాగర్ జలాలు విడుదల చేసి ఆయకట్టు పరిధిలో ఇరవై వేల ఎకరాల్లో పంటలు కాపాడాలని శనివారం వైరా ఐబీ డిఇ కార్యాలయం వద్ద రైతు మహా ధర్నా, 20 నుంచి రైతు దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తెలిపారు. శుక్రవారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 30 వైరాలో స్థానిక అధికారులకు, అక్టోబర్ 31 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన నిర్వహించి ఆయకట్టు పరిధిలో పంటలు రక్షించే ప్రయత్నం ప్రభుత్వం చేయాలని వినతిప్రతాలు అందజేయడం జరిగిందని అన్నారు. నవంబర్ 16న వైరా ఐబీ డిఇ కార్యాలయం వద్ద రైతులు ఎండిపోతున్న వరి దుబ్బులతో నిరసన వ్యక్తం చేయడంతో పాటు, శనివారం నుంచి రైతులు దశల వారీగా ఉద్యమంకు పిలుపు ఇవ్వడంతో ఇరిగేషన్ ఉన్నత అధికారులు స్పందించి వైరా రిజర్వాయర్‌కు సాగర్ జలాలు విడుదలకు నీటి పారుదల శాఖ సిఈ విద్యాసాగర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. రిజర్వాయర్ నుండి మిషన్ భగీరథకు ఉపయోగించిన నీటికి ప్రత్యామ్నాయంగా సాగర్ జలాలు విడుదలకు అధికారులు నిర్ణయం చేయడంతో శనివారం రైతుల మహా ధర్నాను, సోమవారం నుంచి జరిగే రైతు నిరవధిక దీక్షలను తాత్కాలికంగా విరమణ చేసినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం మిషన్ భగీరథ కోసం 14 అడుగుల నీరు నిల్వ ఉండాలనే నిబంధన రద్దు కోసం రైతు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. సమావేశంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పల్లెబోయిన కృష్ణ, కామినేని రవి, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు.. అంకెల గారడీ

ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ అబ్జర్వర్ మహ్మద్ ఆరీఫ్ నసీం ఖాన్

నా స్థానికత నిరూపిస్తా... దమ్ముంటే నా డివిజన్‌కి రా

డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ గెలుస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మాయ మాటలతో అంకెల గారడీలతో ప్రజలను మోసం చేస్తుందని మహారాష్ట్ర మాజీ మంత్రి, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ అబ్జర్వర్ మహ్మద్ ఆరీఫ్ నసీం ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని సంజీవరెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మైనారిటీలను, ఎస్సీలను, బడుగు బలహీన వర్గాలను మోసం చేసిందన్నారు. వక్ఫ్ భూములు మొత్తం 77వేల ఎకరాలుంటే వాటిలో 55వేల ఎకరాలు సేకరించి వాటికి లెక్కా పత్రం లేకుండా మాయ చేశారన్నారు. అదే భూముల ద్వారా ముస్లిం అభ్యున్నతికి పాటుపడకుండా కబ్జాలు చేసి పంచుకున్నారని ఆరోపించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, అమలు చేయక పోగా ఆనాడు రాజశేఖరెడ్డి ఇచ్చిన రిజర్వేషన్‌ని కుదించి వేశారని, అలాగే గొప్ప మాటలు చెప్పే బిఆర్ఎస్ నాయకులు మైనారిటీ లకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి మైనారిటీ కమిషన్ వేస్తామని మాయ మాటలతో వస్తున్నారన్నారు. ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ మాట్లాడుతూ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయారని, జోహార్ స్థానికురాలు కాదని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మీడియా సమావేశంలో ఆరోపించారని, నా స్థానికత ఏంటో నిరూపిస్తా నీకు దమ్ముంటే నా డివిజన్‌కు రా అని సవాల్ విసిరారు. నాగరాజూ నోరు అదుపులో పెట్టుకో అని హెచ్చరించారు. కార్పొరేటర్ కమర్తపు మురళి మాట్లాడుతూ కొనటం అమ్మటం బీఆర్ఎస్ సంస్కృతి అన్నారు. బెదిరించడం, కబ్జాలు చేయటం, రాజకీయ వ్యాపారం చేసేది మీరని ఆరోపించారు. మీరు ఆనాడు బి ఫారాలు ఇచ్చేటపుడు ప్రతి కార్పొరేటర్‌తో పిఏ కిరణ్ పేరు మీద స్టాంప్ పేపర్‌లు తయారు చేసి సంతకాలు చేయించి రాజకీయ వ్యాపారం చేసింది మీరని, ఇకనైనా మారండి అని హితవు పలికారు. రాబోయే ఎన్నికలలో ఖమ్మం నియోజకవర్గ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడడం ఖాయమన్నారు. తుమ్మల నాగేశ్వరరావు గెలుపు ఖాయమన్నారు. విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రఫేదా బేగం, షేక్ జానబీ, తేజావత్ హుస్సేన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, నగర కాంగ్రెస్ నాయకులు చావా నారాయణరావు, రావూరి సైదుబాబు, మిక్కిలినేని నరేందర్, ముస్తాఫా, ముక్తార్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

దొరల పాలనకు చరమగీతం పాడుదాం

- **వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే**
- **పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి**

నవతెలంగాణ- ఖమ్మంరూరల్



దొరల పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, వచ్చేది ఇక ఇందిరమ్మ రాజ్యమే అని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆరెకోడు, ఆరెకోడు తండా, కాచిరాజుగూడెం, వాల్యాతండా, కస్నాతండా, తనగంపాడు, గూడురుపాడు గ్రామాల్లో సీపీఐ నాయకులతో కలిసి శుక్రవారంఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఎంతో మంది పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం వస్తే.. కేవలం ఒక్క కల్వకుంట్ల కుటుంబానికే తెలంగాణ వచ్చిందా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు 10 ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని వివరించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు కానీ కేసీఆర్ కుటుంబంలో మాత్రం ఆరు ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవచేశారు. ఇందిరమ్మ రాజ్యం కోసం, ప్రజా పరిపాలన కోసం హస్తం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని కోరారు. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన మూడు నెలల్లోనే అధికార పార్టీలోకి జంప్ అయ్యారని కందాళను ఉద్దేశించి విమర్శలు చేశారు. అభివృద్ధి కోసమే పార్టీ మారాను అని చెబుతున్న ఆయన గ్రామాల్లో ఎంత మందికి రెండు పడకగదుల ఇళ్లు ఇచ్చారు, ఎంత మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చారని ప్రశ్నించారు. నన్ను ఓడించేందుకు కేసీఆర్ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజాబలం ముందు ఇవేమీ పనిచేయవన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేశ్, రాష్ట్ర నాయకుడు మౌలానా, జిల్లా నాయకులు రామ్మూర్తినాయక్, పుచ్చకాయల కమలాకర్, తనగంపాడు సర్పంచ్ వేణు, కస్నాతండా సర్పంచ్ ఆశ, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నా చేతిలో తుమ్మల మళ్లీ ఓడిపోవడం ఖాయం

బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

నవ తెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 39 డివిజన్‌లో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో నామీద ఓడిపోయి పాలేరు పోయిన తుమ్మల, అక్కడ ఓడిపోయి మళ్ళీ ఖమ్మం వచ్చాడని, ఈ సారి కూడా తన చేతిలో ఓడిపోవడం ఖాయమని అన్నారు. ఆనాడు ఖమ్మంలో ఎక్కడ చూసినా దోమలు, పందులు, అపరిశుభ్ర వాతావరణం ఉండే ఖమ్మం మరి ఇప్పుడెట్లుందో ప్రజలు గమనించాలన్నారు. మీరు మళ్లీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే మన ఖమ్మం సుందరంగా తీర్చిదిద్దుతా అని అన్నారు. ప్రజలారా ఒకసారి ఆలోచన చేయండి...ఖమ్మం హైదరాబాద్ తర్వాత ది బెస్ట్ సిటీ గా ఉండాలనేది నా కోరిక అన్నారు. తుమ్మల చంద్రబాబును మోసం చేసిండు.. కెసీఆర్‌ను మోసం చేసిండు.. రేపు మిమ్మల్ని కూడా మోసం చేస్తడన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్‌జెసి కృష్ణ, ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి మెంతుల శ్రీశైలం, మార్కెట్ యూనియన్ నాయకుడు నున్నా మాధవరావు, నన్ని పఠాన్, దోన్వాన్ శ్రీను, నామవరపు ఈశ్వర, నాగన్ నాయక్, నరేష్, గణేష్, సతీష్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

టిఫిన్ సెంటర్‌లో దోశె వేస్తూ పువ్వాడ వినూత్న ప్రచారం

ఖమ్మంమున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో త్రీ టౌన్ ప్రాంతంలోని 31వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఓ టిఫిన్ సెంటర్‌లో అమ్మ.. నేను వేస్తా దోశా అంటు నిర్వాహకురాలితో కలిసి దోశలు వేసి ప్రజలకు అందించారు. మన ఖమ్మం అభివృద్ధి ఇంకా కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని డివిజన్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఖమ్మం టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, కార్మికుల నాయకుడు నున్నా మాధవరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి మెంతుల శ్రీశైలం, దుడ్డంగుల రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తుపల్లిని జిల్లా చేయడమే... మా ముందున్న తక్షణ కర్తవ్యం

- **ప్రతి కుటుంబానికి దళితబంధు కచ్చితంగా వస్తుంది**
- **సత్తుపల్లిలో ఐటీ టవర్, కన్వెన్షన్ సెంటర్, శిల్పారామంకు కృషి**
- **రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి**

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లిని జిల్లా చేయడమే మా ముందున్న తక్షణ కర్తవ్యమని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ డాక్టర్ బండి శుక్రవారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి, గాంధీనగర్, కృష్ణమందిరం, అంబేద్కర్‌నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సభల్లో అక్కడి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సత్తుపల్లిని జిల్లాగా చేయడానికి కావాల్సిన జనాభా భౌగోళిక, నైసర్గిక స్వరూప అర్హతలు పుష్కలంగా ఉన్నాయన్నారు. సత్తుపల్లిని జిల్లాగా చేయడం వల్ల ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లాస్థాయి కార్యాలయాలన్నీ ఒక్కడే కొలువు తీరతాయన్నారు. ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు పథకం అందుతుందని స్పష్టం చేశారు. కాదు కూడదని ఎవరైనా అంటే వారిని పిచ్చివారితో పోల్చండని బండి అన్నారు. దళితులే కాకుండా బీసీలు, మైనార్టీలను కూడా ఆదుకొనేందుకు కేసీఆర్ కంకణ బద్ధులై ఉన్నారన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న పథకాల్లో మనం ఎక్కడ వెతికనా అందులో స్వార్థమనేది మచ్చుకైనా కానరాదన్నారు. ఏ పథకం మనం చూసినా అందులో మానవీయ కోణం తప్పకుండా ఉంటుందన్నారు. ఇదే క్రమంలో కేసీఆర్ అమలు చేసే పథకాల్లో ఏదో ఒక పథకం అందని ఇల్లంటూ మన భూతద్దం పెట్టి వెతికినా దొకరదన్నారు. సత్తుపల్లి విద్యాభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఐటీ టవర్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామన్నారు. కన్వెన్షన్ సెంటరు, శిల్పారామం ఏర్పాటుకు కృషి జరుగుతుందన్నారు. ఈ ప్రాంత గడ్డపై పుట్టిన వాడిగా ఇక్కడి ప్రజలకు ఏదో ఒక మంచి కార్యక్రమం చేయాలనే ఆలోచన ఉన్న క్రమంలో సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 23 వార్డుల్లో ఒక్కో వార్డుకు తమ సంస్థల్లో ఉద్యోగం ఇస్తానని డాక్టర్ బండి ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మానవతారాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, డీసీసీబీ డైరెక్టర్లు చల్లగుండ్ల కృష్ణయ్య, గొర్ల సంజీవరెడ్డి, కౌన్సిలర్లు ఎండీ సతీమా ఖాతూమ్ గఫార్, గుండ్ర రాఘవేంద్ర, అద్దంకి అనిల్‌కుమార్, దేవరపల్లి ప్రవీణ్‌కుమార్, మారుతి సూరిబాబు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే రఫీ, నాయకులు వీరపనేని బాబీ, నడ్డి ఆనందరావు, నరుకుళ్ల శ్రీనివాసరావు, మేకల నరసింహారావు, మానుకోట సత్యనారాయణ, మరికంటి శ్రీను పాల్గొన్నారు.



కేసీఆర్ పథకాలన్నీ ఓటు బ్యాంకు రాజకీయం

బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థి అయితగాని శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఖమ్మం

కేసీఆర్ పథకాలన్నీ ఓటు బ్యాంకు రాజకీయం అని బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం అభ్యర్థి అయితగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం రఘునాధపాలెం మండలం చిమ్మపూడి, కోటపాడు లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల అధికార దవాహానికి మన పిల్లల భవిష్యత్తును అంధకారంగా నెట్టేస్తున్నారని ఆరోపించారు. పిల్లల కోసం అహర్నిశలూ శ్రమించే తల్లిదండ్రులారా... పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాల్సింది ప్రభుత్వాలే కదా..!. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం రాజకీయం చేస్తూ వివిధ పథకాలు పెట్టి, పిల్లల విద్య, ఉద్యోగం, ఉపాధి విషయంలో మాత్రం పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆలోచన విధానం మారాలంటే బీఎస్పీకి ఓటేసి గెలిపించాలని కోరారు.

భూక్యా వీరభద్రంను గెలిపించండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-కొణిజర్ల



నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ఉంటున్న వైరా నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సిపిఎం కార్యలయంలో శుక్రవారం పార్టీ మండల కమిటీ సమావేశం పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ఐదు స్థానాల్లో సిపిఎం అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. వైరా నియోజకవర్గంలో సీపీఎం, గిరిజన సంఘం, రైతు సంఘాలతో పాటు పలు పార్టీ అనుబంధ సంఘాలతో కలిసి బలమైన ఉద్యమాలు నిర్వహించామన్నారు. ప్రధానంగా పోడు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న పోడుసాగుదారులకు అండగా నిలబడి పోడు పట్టాలు ఇప్పించిన ఘనత ఎర్రజెండాలకే దక్కుతుందన్నారు. పోడు పట్టాలు ఇవ్వాలని అనేకసార్లు ఉద్యమాలు చేసి పీడీ యాక్ట్ కేసులో ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించినటువంటి గిరిజన బిడ్డ భూక్యా వీరభద్రంని గెలిపించాలన్నారు.డబ్బులు సంచులతో వస్తున్న బూర్జువా, మతతత్వ పార్టీల అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాల్సిన సమయం వచ్చిందన్నారు. నిజాయితీ, అవినీతిలేని పరిపాలన కమ్యూనిస్టు పార్టీలతో సాధ్యమౌతుందన్నారు. వైరా నియోజకవర్గంలో భూక్యా వీరభద్రం గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, పార్టీ సీనియర్ నాయకులు చింతనిప్పు వెంకయ్య, చల్లా నారాయణ, చింతపల్లి ప్రసాద్, అన్నారపు వెంకటేశ్వర్లు, బోయినపల్లి శ్రీనివాసరావు, దొడ్డపునేని కృష్ణార్జునురావు, బొడ్డుపల్లి వీరభద్రం, హరి చందు, తాళ్లపల్లి విజయ కుమారి, అజయ్ బాబు, వేముల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి వీరభద్రం సతీమణి ఇంటింటి ప్రచారం

వైరాటౌన్ : సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు భూక్యా వీరభద్రం సతీమణి భూక్యా విజయతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం వైరా పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భూక్యా వీరభద్రంను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయలకులు మల్లెంపాటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, మాడపాటి మల్లికార్జున్, మాదినేని రజినీ, దేవబత్తిని లక్ష్మీతులసి, దేవబత్తిని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనిషికి పట్టం కట్టండి

వైరా కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్

నవతెలంగాణ-కారేపల్లి



కాంగ్రెస్ అంటేనే అన్ని వర్గాల అభివృద్ధిని కోరుకునే పార్టీ అని, కాంగ్రెస్ పేదలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు ప్రజలకు నచ్చాయని, కాంగ్రెస్ వైరా నియోజవర్గ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్, జిల్లా నాయకురాలు పోట్ల మాధవిలు అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలంలో విస్తృతంగా ప్రచార నిర్వహించారు. మంగళితండా నుండి ప్రారంభమైన ప్రచారం మాధారంలో ఊపందుకుంది. గుంపెళ్ళగూడెం, సూర్యతండా గ్రామాల్లో పార్టీలో చేరిన వారిని ఆక్కున చేర్చుకుంటూ ప్రచారం సాగింది. మాలోత్ రాందాస్ పర్యటనలో గేటురేలకాయపల్లి సర్పంచ్ బానోత్ సక్రాం, కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. ప్రచార సభలలో రాందాస్‌నాయక్, పోట్ల మాధవి మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యన ఉండే ప్రజల మనిషినని రాందాస్‌నాయక్‌ను గెలిపించి పట్టం కట్టాలని వేడుకున్నారు. అన్ని వర్గాలను సంక్షేమాన్ని కోరుతున్న కాంగ్రెస్ యువతరానికి ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయటం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మోసపోయిన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, సోసైటీ డైరక్టర తోటకూరి రాంబాబు, నాయకులు భాగం నాగేశ్వరారవు, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), గుగులోత్ శ్రీను, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ భీముడు, సపావట్ నాగులు, గణపారపు లక్ష్మినారాయణ, బానోత్ రాంమ్మూర్తి, మండెపూడి సత్యనారాయణ, మజీద్‌పాషా, బానోత్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, ప్రజా ఉద్యమాల నేత భాస్కర్‌ను గెలిపించాలి

- అవినీతి, డబ్బు రాజకీయాలను ఓడించాలి
- ఎన్నికల ప్రచార సభలో ఎం.సాయిబాబు, పొన్నం వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-ముదిగొండ



ప్రజా సమస్యలపై ఉద్యమించే కార్మిక, కర్షిక ఉద్యమాల నేత పాలడుగు భాస్కర్‌ను ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే, అసెంబ్లీలో ప్రజా గొంతుకుగా శ్రామిక వర్గాలకు అండగా ఉంటాడని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, సీఐటీయు జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు అన్నారు. మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ ఎన్నికల ప్రచారం మండల మండలంలో వల్లాపురం, అమ్మపేట, వనంవారి కిష్టాపురం, ముత్తారం, పండ్రేగుపల్లి ఖానా పురం, న్యూలక్ష్మీపురం, సువర్ణాపురం గ్రామాల్లో శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా అమ్మపేటలో జరిగిన సభలో వారు మాట్లాడారు. సిపిఐ(ఎం) ఎమ్మెల్యేల హయాం లోనే మధిర అభివృద్ధి జరిగిందన్నారు. అవినీతి, డబ్బు రాజకీయాలతో ఓట్ల కోసం ప్రజల ముందుకు వస్తున్న వారిని ఓడించి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే పాలడుగు భాస్కర్ గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలన్నారు. బోడేపూడి సుజల స్రవంతి పథకం పేరుతో వాటర్ ట్యాంకులు నిర్మించి మధిర నియోజకవర్గ ప్రజలకు మంచినీరు సౌకర్యం కల్పించామన్నారు. బారాస ప్రభుత్వ పాలనపై ప్రజావ్యతిరేకిత పెరిగిందన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బారాస ప్రభుత్వం అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మూడుసార్లు నియోజకవర్గంలో గెలిసి చేసిన అభివృద్ధి శూన్యంమన్నారు. ముదిగొండ మండలం కమ్యూనిస్టులకు నిలయమని కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి భాస్కర్‌ను గెలిపించాలని కోరారు. మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఏజెండాగా పనిచేస్తున్న తను గెలిపిస్తే బోడేపూడి, బాజి హనుమంతు, కట్టా వెంకట నరసయ్యల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు. తొలిత ఆయా గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, మహిళలు, నాయకులు, యువతి యువకులు భారీగా హాజరై పాలడుగు భాస్కర్కు పూలమాలవేసి ఘనంగా స్వాగతం పలికారు. హారతి పళ్లాలతో దీవెనలు అందించారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు బండి పద్మ,వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, జోన్ కన్వీనర్ వేల్పుల భద్రయ్య, మండల నాయకులు టీఎస్ కళ్యాణ్, యండ్రపల్లి రవికుమార్, తాటికొండ అప్పయ్య మద్దినేని దశరథ రామయ్య, పోలూరి నరసింహారావు, ఊటుకూరి గోపయ్య, బెజవాడ వెంకటేశ్వరరావు, మునగాల గురవయ్య, మందరపు వెంకన్న, రాయల శ్రీనివాసరావు, వైస్‌ఎంపిపి మంకెన దామోదర్, కందిమల్ల తిరుపతి, మాదారపు శ్రీనివాసరావు, చింతకాయల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు సీపీఐ(ఎం)కే ఉంది

- ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేశాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- జిల్లా కోర్టులో, షాపింగ్ మాల్స్‌లో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎర్రా శ్రీకాంత్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మంలో ఓటు అడిగే హక్కు ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన సీపీఐ(ఎం)కే ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం)కు ఓటేయండని పార్టీ ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మంలోని జిల్లా కోర్టు, షాపింగ్ మాల్స్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కోర్టులో బార్ అసోసియేషన్ నాయకులను, న్యాయవాదులను కలిసి ఓటుని అభ్యర్థించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైన ప్రజా సమస్యలపై పోరాడారా అని ప్రజలు ఆలోచించి నిత్యం ప్రజల కోసం కార్మికుల ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఎం అభ్యర్థి యర్రాశ్రీకాంత్‌కి ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం కృషి చేశానని, అనేక నిర్బంధాలు, కేసులను సైతం ఎదుర్కొని పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. అందుకనే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, నన్ను గెలిపిస్తే అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై పోరాడుతానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, ప్రముఖ న్యాయవాదులు ఐలూ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, ఐలూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతనిప్పు వెంకట్, యన్ నవీన్ చైతన్య, ఐలు జిల్లా నాయకులు జక్కంపూడి నాగేశ్వరరావు, రామలక్ష్మి, మీసాల వెంకటేశ్వర్లు, తన్నీరు పాపయ్యా, పి.గంగాధర్, సీపీఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు, నాయకులు బండారు యకయ్యా, పిన్నిటి రమ్య, బండారు రమేష్, చింతల రమేష్, సత్తెనపల్లి శ్రీను, అమరావతి, రమాదేవి, నాగమణి, పగడాల నాగేశ్వరరావు, తిప్పతి.నర్సింహా, నెలుట్ల వెంకన్న, పోతురాజు వెంకటి, జెట్ల ఆనందరావు, తోట నాగరాజు, కుర్రి వెంకటస్వామి, పెద్ది నగయ్య, దనియకుల నాగేశ్వరరావు, బోడేపుడి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఆకుల గాంధీని కలిసిన సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్

ఖమ్మం నగర ప్రముఖులు ఆకుల గాంధీని సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి సీపీఐ(ఎం), తనకు ఓట్లు వేయాలని ఆయన అభ్యర్థించారు. శుక్రవారం ఖమ్మంలోని బురహన్ పురంలో ఆకుల గాంధీ నివాసానికి సీపీఐ(ఎం) అసెంబ్లీ అభ్యర్థి యర్రా శ్రీకాంత్ , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్‌తో పాటు వెళ్లి కలిసి పార్టీకి తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ గత 40 ఏళ్ల నుండి విద్యార్థి, యువజన్ సమస్యలతో పాటు కార్మిక ఉద్యమ నేతగా అనేక ప్రజా సమస్యలపై పనిచేశాననీ, ఖమ్మంలో నీతిగా నిజాయితీగా సీపీఐ(ఎం) పరిపాలించిందనీ తెలిపారు. తనకు ఓట్లు వేసి గెలిపించాలని, మద్దతు తెలపాలని ఆయన అభ్యర్థించారు. యర్రా శ్రీకాంత్‌కు నగర ప్రముఖులు ఆకుల గాంధీ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆకుల గాంధీ తన నివాసానికి వచ్చి మద్దతు అడిగిన యర్రా శ్రీకాంత్‌తో మాట్లాడుతూ నా సంపూర్ణ మద్దతు తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, బండారు యాకయ్య, చింతల రమేష్ పాల్గొన్నారు.

కార్మికులకు అండ కమ్యూనిస్టు జెండా

- సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి ఇంటింటి ప్రచారం
- గ్రామ గ్రామాన అపూర్వ స్వాగతం

నవతెలంగాణ-వేంసూరు

కార్మికులకు అండగా కమ్యూనిస్టు పార్టీ జెండా అండగా ఉందని సత్తుపల్లి నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి అన్నారు. శుక్రవారం మండలంలో పల్లెవాడ, చోడవరం, రాజు గూడెం, వైయస్ బంజారా, ఆడసర్లపాడు, రామన్నపాలెం, గూడూరు, కుంచపర్తి, బీరాపల్లి, జయలక్ష్మి కొండగట్ల, చిన్న మల్లెల గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల పక్షాన



నిలిచే సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరారు గ్రామాలలో కార్మిక సంఘాలు ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూటకో పార్టీ మారుతూ బూటకపు వాగ్దానాలు చేసే పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కమ్యూనిస్టుల బలమేంటో పాలకపక్షాలకు తెలిసి వచ్చేలా కార్యకర్తలు పనిచేసి సత్తా చాటాలని కోరారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు మాట్లాడుతూ సిపిఎం పాలిత రాష్ట్రాల్లో విద్య వైద్యం, ఉపాధిలో అధిక ప్రాధాన్యత ఇస్తున్న సంగతి వివరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అరవపల్లి జగన్ మోహన్‌రావు, సీనియర్ నాయకులు అరవపల్లి గోపాలరావు, పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, ఐద్వా నాయకురాలు పాకలపాటి ఝాన్సీ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, కొత్త సత్యనారాయణ, రావూరి సుదర్శన్, వెలిగినేని రామారావు, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, చిరంజీవి, మోహన్‌రావు, శ్రీను, సుందరయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే సింగరేణి రక్షణ

- కార్మికుల శ్రేయస్సే బీఆర్ఎస్ లక్ష్యం
- ఎన్నికల ప్రచారంలో వనమా



నవతెలంగాణ-కొత్తగూడెం

బీఆర్ఎస్‌తోనే సింగరేణి సంస్థ రక్షణ ఉంటుందని, కార్మికుల శ్రేయస్సే బీఆర్ఎస్ లక్ష్యమని ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వనమా శుక్రవారం సింగరేణి జీకే ఓపెన్‌కాస్టు, పీవీకే 5గని, ఏరియా వర్క్‌షాప్ గేట్‌వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మికులను ప్రత్యక్షంగా కలుసుకొని ఓటును అభ్యర్థించారు. టీబీజీకేఎస్ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధ్యక్షతన జరిగిన మీటింగులో వనమా మాట్లాడుతూ సింగరేణి కార్మికుల మీద వున్న ప్రేమ, గౌరవంతో, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన సింగరేణి కార్మికులు మీద వున్న అభిమానంతో అనేక హక్కులు, సౌకర్యాలు సింగరేణిలో అమలు చేస్తున్నారు. ఈ ప్రాంతం వాడిగా కేజీఎం ఏరియా కార్మికులకు ఏ కష్టం వచ్చినా....ఏ ఆపద వచ్చినా...నేనున్నానంటూ మీకష్టాలను తొలగించడానికి ముందుండి పోరాటం చేసిన సందర్భాలు అనేకం వున్నాయని గుర్తుచేశారు. 20 సంవత్సరాల క్రితం 5-బి గనిని ముసివేయాలని యాజమాన్యం ప్రయత్నిస్తే నేను ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆ మైన్ కాపాడడం జరిగిందన్నారు. వీకే-7మైన్ ముసివేస్తే ఆ మైన్ కార్మికులు ఇతర ఏరియాలకు ట్రాన్సవర్ కాకుండా ఇక్కడే సర్దుబాటు చేయించడం జరిగిందని, వీకే ఓసీ ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇంటి స్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. ఈ ఏరియాలో కార్మికులను ఓటు అడిగే హక్కు నాకే వుందని స్పష్టం చేశారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం చేస్తానని, నన్ను గెలిపించడం ద్వారా కెసిఆర్‌ని మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడం కోసం కార్మికులందరూ కారు గుర్తుపై ఓటు వేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కొత్తగూడెం నియోజక వర్గ అధికార ప్రతినిధి జెవిఎస్ చౌదరి, చుంచుపల్లి ఎంపీపీ బాధవత్ శాంతి, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రజాక్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, 11మెన్ కమిటీ మెంబెర్ కాపు కృష్ణ, అబ్దుల్ ఉమర్, పిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్‌కె. గౌస్, తొగరు రాజశేఖర్, కార్మికులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గెలిస్తే శ్రమజీవుల గెలిచినట్టే

- అభ్యర్థి పిట్టల ఆర్జున్



నవతెలంగాణ-దమ్మపేట

అశ్వారావుపేట నియోజకవర్గంలో ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో సీపీఐ(ఎం) గెలిస్తే శ్రామిక, పీడిత, బీద, కూలి, సన్న, చిన్నకారు రైతాంగం శ్రమ జీవులు గెలిచినట్లేనని అశ్వారావుపేట సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పిట్టల అర్జున్‌రావు పేర్కొన్నారు. శుక్రువారం మండలంలోని ఆర్లపెంట, లంకాలపల్లి, అంకంపాలెం, యర్రగుంపు, కొడిశలగూడెం, బొల్లిగట్టు, గ్రామాలలో ఉదయం నుండి రాత్రి వరకు ప్రతి ఇంటికీ తిరుగుతూ అశ్వారావుపేట శాసపసభ్యుడుగా మంచి మెజారిటీతో తనను గెలిపించాలని అర్జున్‌రావు ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ ఎన్నికలలో పార్టీ తరపున తనను అసెంబ్లీకి పంపితే మిగిలిన పోడు భూములకు పట్టాలు ఇప్పించడంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలుతో పాటు రైతులు పేదల పక్షాన కార్మికుల పక్షనా ప్రజా గొంతుకనై పని చేస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికలలో శ్రామిక వర్గాలకు ధన, కుల, అధికార ఆదిపత్యాల మధ్య పోటీ జరుగుతుందని ప్రజలందరూ గమనించి ప్రజా అభ్యుదయానికి పనిచేసే సీపీఐ(ఎం)ని గెలిపించాలని సుత్తి కొడవలి నక్షత్రం పై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అర్జున్ పర్యటన సందర్భంగా పలువురు మహిళలు హారతులు ఇస్తూ యువకులు పూలు చల్లుతూ తమ తమ గ్రామాలకు నృత్యాలు చేస్తూ అర్జున్‌ని ఆహ్వానించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దొడ్డా లక్ష్మీనారాయణ, పెనుబల్లి నానారావు, కూరం గోపరాజు, మడకం వెంకటేశు, పెద్దకాపు సిహెచ్ బ్రహ్మయ్య, దినేష్, కూరం లక్ష్మణరావు అకంపాలెం, ఆర్లపెంట గ్రామల పార్టీ సభ్యులు సానుభూతి పరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపించండి

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జీఎస్ శంకర్రావు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం నియోజకవర్గం ప్రజా సమస్యలపై పోరాడి అభివృద్ధి చేసే వారికి ఓటు వేసి నిజాయితీ రాజకీయాలను బతికించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జిఎస్ శంకర్ రావు కోరారు. భద్రాచలం పట్టణంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యను గెలిపించాలని ఇంటింటి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ పార్టీ ప్రజాప్రతినిధులు ఉన్న కాలంలో భద్రాచలం సమగ్ర అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. డబ్బు, మద్యం పంచి గెలవాలని చూసే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు ఏమాత్రం సేవ చేయమని అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) అభ్యర్థులు అనేక సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసి అభివృద్ధికి నిధులు సాధించారని అన్నారు. అసెంబ్లిలో ఎర్రజెండా లేని లోటు స్పష్టంగా కనబడుతుందని ప్రజా సమస్యలపై ఏమాత్రం చర్చ జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడే నవ యువకుడు కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించడం ద్వారా భద్రాచలం అభివృద్ధికి బాటలు వెయ్యాలని కోరారు. కుంజా బొజ్జి, సున్నం రాజయ్య పోరాట వారసుడిగా రాజకీయాలలోకి వచ్చిన పుల్లయ్య నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తారని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, జీవనజ్యోతి, పుణ్యవతి, వనమ్మ, అజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, రవణమ్మ, సౌదామని తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రాష్ట్రం సోనియమ్మ చలవే

- బార్ల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్ దే
- కాంగ్రెస్ అభ్యర్థి కోరం



నవతెలంగాణ-ఇల్లందు

తెలంగాణా రాష్ట్రం సిద్ధిస్తే మన బతుకులు బాగుపడతాయనే గొప్ప ఆశయంతో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే చలించిన సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం నియోజకవర్గంలోని గార్ల మండలం బాలాజీ తండా, నాగారం, శేరిపురం, మర్రిగూడేం, అంకన్న గూడెం, సీతంపేట గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తమ గ్రామాలకు వచ్చిన సందర్భంగా గ్రామ గ్రామాన మహిళలు పెద్దయెత్తున తరలివచ్చి హారతులు, పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దలితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఏర్పాటై నేటికీ పదేళ్ళు గడిచినా మన రాతలు మాత్రం మారలేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ సమస్యతో వేలాది మంది నిరుద్యోగులు చనిపోతున్నా పట్టించుకోని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం తన ఇంట్లో ఐదు గురికి క్యాబినేట్ ఉద్యోగాలిచ్చి విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారాన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో గల బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కూడా దోపిడీ దొంగల్లా నియోజకవర్గాల్ని అందినకాడికి దోచుకున్నారని, ఇలాంటి అవినీతి పరుల ఆటలు కట్టించడానికి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మీ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, సొసైటీ చైర్మెన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, జెడ్పీటీసీ ఝాన్సీ, సర్పంచులు బన్సీ లాల్, కుంతీ, జానకీరాణి, ఎంపీటీసీలు నాగమణి, బట్టు వెంకట్ లాల్, నాగరాజు, వెంకట్ లాల్, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, షంశాధ్ భేగం, ఇందుర్తి వెంకట్ రెడ్డి, గుండా వెంకట్ రెడ్డి, నాగేశ్వరరావు, పాషా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



తెల్లం గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్సీ

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి తెల్లం వెంకట్రావు గెలుపుతోనే సాధ్యం అవుతుందని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. శుక్రవారం వివిద పార్టీలకు చెందిన 150 మంది యువత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గౌరవరం గ్రామపంచాయతీ సర్పంచ్ సోడి జ్యోతి, లక్ష్మీనరం గ్రామానికి చెందిన మద్ది సందీప్, నాగేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరిన యువతకు తాతా మధు, ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావులు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడుతూ కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అన్నె సత్యానారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, సీనియర్ నాయకులు సాగి శ్రీనివాస రాజు, అదికార ప్రతినిధి ఎండీ జానీ పాషా, ఎండీ హలీం ఖాన్, మండల ఇంచార్జిలు జి.వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉపాధ్యక్షులు కామేష్, నాగేశ్వరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోలింగ్ బూతులను పరిశీలించిన హరి కిషోర్

నవతెలంగాణ-ఇల్లందు

ఈ నెల 30వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ ఎస్.హరి కిషోర్ మున్సిపల్ పరిధిలోని 24 ఫిట్, మండలంలోని విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్ నాలుగు పోలింగ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ర్యాంపులు, విద్యుత్, ఫర్నిచర్, మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశీలించి, పోలింగ్ బూతుల వారిగా మొత్తం ఎన్ని ఓట్లు ఇందులో స్త్రీలు, పురుషులు, గత ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత అని అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట తహశీల్దారు కార్యాలయంలోని సిబ్బంది, ఇల్లందు మండల ఎంపీడీవో బాలరాజు, మున్సిపాలిటీ కమిషనర్, సెక్టార్ అధికారి ఎంపీఓ చిరంజీవి, ప్రోటో కాలు ఇన్‌చార్జి అంకుశావాలి పంచాయతీ కార్యదర్శులు ఎస్.సంజీవసుస్మిత, తిరుపతిరావు బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

వనభోజనాలలో కుల రాజకీయాలు

- బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఎంపీ వద్దిరాజు కాపులకు పిలుపు



నవతెలంగాణ-అశ్వారావుపేట

మున్నూరు కాపులకు తగిన గుర్తింపునిచ్చింది బీఆర్ఎస్ మాత్రమేనని, దాన్ని తిరిగి గెలిపించి జాతి ఆత్మ గౌరవాన్ని నిలుపుకోవాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తన జాతి జనులకు పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ పాలనలోనే మున్నూరు కాపులకు ప్రాధాన్యం లభించిందని ఆయన అన్నారు. స్థానిక పామాయిల్ తోటలో శుక్రవారం నిర్వహించిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ఆయన హాజరు అయ్యారు. 20 ఏళ్ళు వెనక్కి చూసుకుంటే సామాన్యులకు లభించిన ప్రాధాన్యత ఏంటని, కేసీఆర్ దశాబ్ది కాలంలోనే వారికి ఎటువంటి గుర్తింపు వచ్చింది బేరీజు చేసుకోవాలని, జాతి కోసం తాను పడిన కష్టాన్ని గుర్తించిన కేసీఆర్ మహెూన్నతమైన స్థానం కల్పించి ఎంపిగా పంపించారని గుర్తు చేశారు. 2014కు ముందు మున్నూరు కాపులును అన్ని రాజకీయ పార్టీలు ఎడంగానే చూశాయి తప్ప సమస్యలను పరిష్కరించ లేదని తెలిపారు. ఈ ఎన్నికల్లోనూ మున్నూరు కాపులకు కాంగ్రెస్ కేవలం 3 సీట్లు మాత్రమే ఇచ్చిందని, అటువంటి పార్టీని బొంద పెట్టాలని సూచించారు. బీజేపీ కూడా రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి బండి సంజయ్‌ని దింపి పక్కన పడేసింది అని, ఇప్పుడు బీసీలను ముఖ్యమంత్రిని చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతుంది అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జి ఉప్పల వెంకట రమణ, స్థానిక కాపు నాయకులు యు.ఎస్ ప్రకాశ్, తాడేపల్లి రవి, నిర్మల పుల్లారావు, చిన్నంశెట్టి వెంకట నరసింహంలు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ 8
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | నవంబర్ 18-2023 www.navatelangana.com

ప్రజా నాయకుడుని గెలిపించండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



ప్రజా సమస్యలపై అను నిత్యం పోరాడే నియోజక వర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి అయిన పిట్టల అర్జున్ రావుని గెలిపించాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని భీమునిగూడెం గ్రామంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20, 21 తేదీల్లో మండలంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ రావు పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అశ్వారావుపేట నియోజక వర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎవరూ గెలిచిన ఆ పార్టీలో ఉండేవారు కాదని వారు వ్యక్తిగత లాభాలు కోసం పదవులు కోసం పని చేసే వారు అని వున్న ఇద్దరు అభ్యర్థులు ఒకరు గతంలో బీఆర్ఎస్ నుండి పోటీ చేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్నారని, మరొకరు తెలుగుదేశం నుండి పోటీ చేసి ఇప్పుడు బీఆర్ఎస్ నుండి పోటీలో వున్నారన్నారు. వీరిలో ఎవరు గెలిచినా ఆరు నెలల్లో పార్టీ మార్పులు వుంటాయి అని అన్నారు. గత రెండు దశాబ్దాలుగా విద్యార్థి నాయకుడిగా విద్యార్థులు సమస్యలు పరిష్కరించి కరోనా సమయంలో అధికార పార్టీ నాయుకులు ఇళ్ళల్లో దాక్కొని ఉంటే పిట్టలు అర్జున్ రావు ప్రాణాలను లెక్క చేయకుండా అనేక మందికి కరోనా సేవలు చేశారన్నారు. పోడు భూములు పోరాటంలో ఎన్నో కేసులు ఎదుర్కొని, గిరిజనలకు పోడు హక్కు పత్రాలు సాధించారని అన్నారు. రైతులు, కార్మికులు సమస్యలు కోసం ఎన్నో పోరాటాలు చేశారని, అలాంటి నాయుకుడుని చట్ట సభల్లోకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయుకులు ఉబ్బనపల్లి నాగేశ్వరావు, మండల కార్యదర్శి వెంకటరత్నం, శ్రీనివాస్, రాఘవులు, రాజులు, రాజమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అర్జున్‌ను గెలిపిద్దాం : సీపీఐ(ఎం)

చంద్రుగొండ ధన బలానికి జన బలానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో కార్మికుల పక్షాన మాట్లాడే పిట్టల అర్జునుని గెలిపించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ అన్నారు. శుక్రవారం చంద్రుగొండలో సీపీఐ(ఎం) అసెంబ్లీ అభ్యర్థి పిట్టల అర్జున్ గెలిపించాలని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీధర్ మాట్లాడారు.

అర్జున్ బూర్జువా పార్టీల నాయకుల్లా మాదిరిగా పూటకో పార్టీ మార్చే వ్యక్తి కాదని, ఎర్రజెండా క్రమశిక్షణలో పెరిగిన అర్జున్‌కి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఐలూరు రాంరెడ్డి, మండల కమిటీ సభ్యులు విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు వేణు, రాయి రాజా, వెంకటాచారి, నాగులు మీరా రెహమాన్, చల్లపల్లి రాజా, కాంతారావు, దాసరి సీతారాములు, శ్రీనివాసరావు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ఉధృతం చేసిన బీసీవైపీ అభ్యర్థి

నవతెలంగాణ-అశ్వారావుపేట



అశ్వారావుపేట నియోజకవర్గం బీసీవైపీ ఎమ్మెల్యే అభ్యర్థి, చిట్టితల్లి ఉచిత సేవా సమితి, ఉచిత అంబులెన్స్ వ్యవస్థాపకులు మనుగొండ వెంకట ముత్యం ప్రచారం ఉధృతం చేసారు. శుక్రవారం దమ్మపేట నుండి అశ్వారావుపేట వరకు వందలాది ద్విచక్ర వాహనాలుతో ప్రచారం నిర్వహించారు. మా పెద్దన్న, పేదలు బాధ తెలిసిన మా అన్న అంటూ మహిళలు పూలతో ఘనంగా స్వాగతాలు పలికారు. ఈ సందర్భంగా అభ్యర్థి వెంకట ముత్యం పలు సెంటర్లలో మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు చెరుకు రైతు గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఉచిత అంబులెన్స్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా అత్యవసర వైద్య నిమిత్తం ఆస్పత్రి వద్దకు వారి అంబులెన్సులు ద్వారా ఎంతోమందిని ఉచితంగా తీసుకువెళ్లి సహాయం చేస్తూ ఉన్న విషయమే. ఈ కార్యక్రమంలో వందలాది మంది యువకులు, సానుభూతిపరులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి

నవతెలంగాణ-అశ్వాపురం

కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌కు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని జగ్గారం గ్రామానికి చెందిన ఎస్.వెంకటేశ్వర్లు (52) కాంగ్రెస్ మీటింగ్‌కి ట్రాక్టర్లలో వెళ్తున్నాడు. ఈ క్రమంలో సరిగ్గా కళ్యాణపురం గ్రామం వద్ద వాటర్ ట్యాంక్ సమీపంలోకి వెళ్ళగానే జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందారు. అయితే జగ్గారం గ్రామం నుండి ట్రాక్టర్‌లో 30 మంది వ్యక్తులు మణుగూరులోని రాహుల్ గాంధీ రోడ్డు షో కార్యక్రమానికి వెళుతుండగా ట్రాక్టర్ ట్రక్కు మధ్య లింకు విడిపోయి ట్రాక్టర్ బోల్తా పడింది. పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను మణుగూరులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే అశ్వాపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వెంకటేశ్వర్లు మృతదేహాన్ని మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇల్లందులో పర్యటించిన సంజీవ్ కుమార్ పాల్

- అభ్యర్థులతో సమావేశం : పలు సూచనలు

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సంజీవ్ కుమార్ పాల్ శుక్రవారం ఇల్లందులో పర్యటించారు. బరిలో ఉన్న 20 మంది అభ్యర్థులతో సమావేశంలో పాల్గొన్నారు. వారికి పలు సూచనలు చేశారు. ప్రతి అభ్యర్థి ప్రత్యేకంగా ఎకౌంటు తెరిచి లావాదేవీలను ఈ అకౌంట్ ద్వారానే జమా ఖర్చులు చేయవలసి ఉన్నదని తెలిపారు. ప్రతి ఖర్చుకు ఓచర్ ద్వారా తెలపాలని, రూ.10వేలు దాటితే చెక్కు గాని ఆన్లైన్ బదిలీ కానీ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి అభ్యర్థి 40 లక్షలకు లెక్క చెప్పవలెనని, పోలింగ్ తర్వాత మీకు ఇచ్చిన నమూనాలో జమా ఖర్చులు సమర్పించాలని తెలిపారు. అభిమానులు ఎవరైనా బహుమతిగా డబ్బులు కానీ వస్తు రూపేనా గాని ఇచ్చినట్లయితే వాటిని కూడా ఈ ఎకౌంటు ద్వారానే ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఓ జె.కాశయ్య, ఏఆర్ఓ కే.రవికుమార్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సిహెచ్ కోటయ్య పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి/గుండాల

ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలు ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా మండల ప్రత్యేక అధికారాలు చర్యలు తీసుకోవాలని పినపాక నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన గుండాల మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసే ఎన్నికలకు సంబంధించి పోలీంగ్ బూతులు, స్టేషన్, మౌలిక సదుపాయాలపై స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాటిపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటర్ స్లిప్‌లను వెంటనే ప్రజలకు అందజేయాలని సూచించారు. అనంతరం పీఓ ఆళ్ళపల్లి మండల పరిధిలోని అనంతోగు గ్రామంలో పోలింగ్ బూతులు, మౌలిక వసతులపై స్థానిక ఎంపీడీవో రామారావు, ఎంపీఓ శ్రీనివాసరావులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సన్నద్ధత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళపల్లి, గుండాల ఎఫ్ఎస్‌టీ గణేష్ నాయక్, వివిధ గ్రామాల కార్యదర్శులు రమేష్, హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలకు ఉచిత విద్యుత్

- పామాయిల్‌కు స్థిరీకరణ ధర
- ఉప్పల వెంకటరమణ

నవతెలంగాణ-దమ్మపేట



నర్సరీలు నడుపుతున్న యజమానులు గత కొంతకాలంగా ఉచిత విద్యుత్ కోసం ఎదురు చూస్తున్నప్పటికీ కొన్ని ప్రత్యేక కారణాల రీత్యా ఉచిత విద్యుత్ నర్సరీలకు ఇవ్వడం జరగలేదని, మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నర్సరీలకు ఉచిత విద్యుత్, పామాయిల్ రైతులకు టన్నుకు 16 వేలు ధర స్థిరీకరణ చేయబోతున్నట్టు అశ్వారావుపేట బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. గతంలో అశ్వారావుపేట ప్రాంతంలో తీవ్రంగా భూ ఉద్యమాలు జరిగి ప్రజలు అశాంతితో కొట్టుమిట్టాడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం భూ ఉద్యమాలకు ఫుల్‌స్టాప్ పెట్టిందని, మా ప్రత్యర్థులు పార్టీల ముసుగులో భూ ఉద్యమకారులను ఎన్నికల బరిలోకి దింపారని, అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు వ్యక్తిత్వాన్ని పరిశీలించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాలను పెంచడంతో పామాయిల్ ధర తగ్గుతుందని ఈ ఎన్నికలలో బీఆర్‌ఎస్ పార్టీ గెలిచిన వెంటనే పామాయిల్ టన్నుకు గరిష్టంగా రూ.16 వేలు స్థిరీకరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 13వ తేదీన దమ్మపేటలో జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, పర్వతనేని రామకృష్ణ, దొడ్డా రమేష్, ఎస్సీ సెల్ నాయకుడు రావూరి వీరయ్య, చిన్నంశెట్టి సత్యనారాయణ, తదితరులు ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



ముస్లిం మత పెద్దలను కలిసిన సాబీర్ పాషా

- కునంనేని గెలుపులో కలిసి రావాలని పిలుపు

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

మండలంలోని ప్రశాంతినగర్ గ్రామ మజితేలిమ్రా మసీదు నిర్వాహక మతపెద్దలను, కమిటీ సభ్యులను సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ గౌస్ భాయ్, లక్ష్మీదేవిపల్లి మండల మైనార్టీ అధ్యక్షులు అయూబ్ ఖాన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ని గెలిపించవలసిందిగా అభ్యర్థిస్తూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని ముస్లిం మైనార్టీ డిక్లరేషన్లను, ఆరు గ్యారెంటీ స్కీములను వివరించారు. సానుకూలంగా స్పందించిన కమిటీపెద్దలు, సభ్యులు, ప్రజలు కచ్చితంగా కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి కూనంనేనిని గెలిపిస్తామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో రహమత్ భాయ్, కరీం భాయ్, మక్బూల్ పాషా, తాషి అహ్మద్ పాషా, నజీర్, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

జారే ఇంటింటి ప్రచారం

- పట్టణ వాసులు బ్రహ్మరథం

నవతెలంగాణ-అశ్వారావుపేట



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం కేంద్రం అయిన అశ్వారావు పేటలో కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అశ్వారావుపేట పట్టణంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, జూపల్లి రమేష్, కట్రం స్వామి దొర నేతృత్వంలో వ్యాపార సముదాయాలలో, ఆయా యాజమాన్యాలను ముఖాముఖిగా ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కే పాషా, నార్లపాటి శ్రీను, సత్యవరపు బాలగంగాధర్, ప్రమోద్, ఎంపీటీసీ వేముల భారతి, సర్పంచ్ రమ్య, ఉప సర్పంచ్ కేదార్ నాధ్‌లు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు ఓటర్ స్లిప్‌లు పంపిణీ

పినపాక గ్రామాల్లో, పట్టణంలోని ప్రతీ ఇంటికి తిరిగి ఓటర్లకు ఓటర్ స్లిప్పు పంపిణీ చేయాలని ఎంపీడీఓ చంద్ర శేఖర్, తహసీల్దార్ వీర భద్ర ప్రసాద్, ఎంపీవో వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఓటర్ స్లిప్‌లను బీఎల్‌ఓలకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్లకు స్లిప్‌లను సకాలంలో పంపిణీ చేసి, ఎన్నికల్లో తప్పక తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, స్థానిక సెక్రటరీలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పై నిత్యం పోరాడే సీపీఐ(ఎం)కు ఓటేయండి

- మండలంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



ప్రజా సమస్యల పై నిత్యం పోరాడే సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయండని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు ప్రజలకు పిలుపిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోటు గత శాసనసభ కాలంలో స్పష్టంగా కనిపించిందని, ప్రజా సమస్యలు ప్రభుత్వ విధానాలు చర్చించాల్సిన వేదిక శాసనసభ అని, ప్రజా ప్రయోజనాలను కాపాడే వేదికగా ప్రజలకు భరోసానివ్వాల్సిన వేదిక గత ఐదు సంవత్సరాల కాలంలో శాసనసభ వేదిక మీద ప్రజా సమస్యల చర్చ నామమాత్రంగా ఉన్నదని పేర్కొన్నారు. అధికార ప్రతిపక్ష శాసనసభ్యుల ప్రభుత్వ పరస్పరం నిందారోపణలు, తిట్లకు వేదిక అయిందని రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే బడ్జెట్‌తో సహా, శాసనసభ సమావేశాలే నామమత్రమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాల గురించి బాధ్యతాయుత చర్చలు లేవని కమ్యూనిస్టు శాసనసభ్యులు మాత్రమే శాసనసభలో ప్రజల సమస్యలు ప్రజా ప్రయోజనాల కోసం గొంతెత్తగలరని తెలిపారు. ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడేది సీపీఐ(ఎం) అని అన్నారు. నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న సీపీఐ(ఎం)ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న, రైతు సంఘం మండల కార్యదర్శి తిరుపతిరావు, సీఐటీయూ మండల కార్యదర్శి వెంకన్న, కేవీపీఎస్ మండల కార్యదర్శి చంటి, రమేష్, మోహన్, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐదే గెలుపు...మా మద్దతు మీకే

- బడుగు బలహీన వర్గాల నాయకుడు కూనంనేని
- విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకులు కనగాల



నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం నియోజక వర్గంలో సీపీఐదే గెలుపు ఖాయమని, మా మద్దతు మీకే ఉంటుందని, బడుగు బలహీన వర్గాల నాయకుడు కూనంనేని సాంబశివరావు అని టీడీపీ నాయకులు కనగాల అనంత రాములు ఉద్ఘాటించారు. శుక్రవారం పట్టణంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 30న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీజేఎస్, ప్రజాపంథా బలపరుస్తున్న సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావుకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మద్దతునిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెంలో 2009 నుండి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉండి అనేక అభివృద్ధి పథకాలు తీసుకువచ్చానన్నారు. కానీ ఎప్పుడో ఒకసారి కొత్తగూడెం పట్టణానికి టూరిస్టులా వచ్చి జనాలకు కల్లబొల్లి మాటలు చెబుతున్న నాయకుడు అభివృద్ధి అంటే నేను నేనంటేనే అభివృద్ధి అంటూ మాయ మాటలు చెప్పుకుంటూ నియోజకవర్గంలో ప్రచారాన్ని సాగిస్తున్నారని విమర్శించారు. పారిశ్రామిక ప్రాంతమైన ఈ నియోజకవర్గంలో కార్మికుల సమస్యల పట్ల వారికి అందవలసిన అభివృద్ధి పథకాల పట్ల అనునిత్యం పోరాటం సాగిస్తుంది సీపీఐ పార్టీ అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించి వారి అభివృద్ధికి నా నాయకత్వంలో బాటలు వేశామని గుర్తుచేశారు. 30న జరుగనున్న ఎన్నికల్లో సీపీఐ పార్టీ అభ్యర్థిని నన్ను అధిక మెజార్టీతో గెలిపించాలని కూనంనేని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియూసీ రాష్ట్ర నాయకులు రత్నాకర్, టీజేఎస్ నాయకులు మల్లెల రామనాథం, కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, చింతలపూడి శేఖర్, సిపిఐ పార్టీ నాయకులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కొండా స్వామి, వేణు, ఆది బాబు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



పాత్రికేయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-ములకలపల్లి

నవంబర్ 17 జాతీయ జర్నలిజం దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాల్వంచ కిన్నెరసాని అధ్యక్షులు లయన్ కేదారేశ్వర రావు అధ్యక్షత వహించగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ లయన్ ఆరుద్ర సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ప్రశ్నించే గొంతుకై పాలకులు ప్రజా సమస్యలు పరిష్కరించేలా పాత్రికేయులు పని చేస్తున్నారన్నారు. అనంతరం మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి.క్రాంతి మాట్లాడుతూ సమాజంలో పాలకులకు, ప్రజలకు మధ్య వారధిగా ప్రజా సమస్యల పట్ల బాధ్యతగా తమ వంతు పాత్రని పోషిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ కేదారేశ్వర రావుతో పాటు అధ్యక్షులు క్లబ్ సెక్రటరీ రేపాక ప్రసాదరావు, లయన్ కుంజ జగన్, క్లబ్ సభ్యులు పాత్రికేయులును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనకం శరత్ కుమార్, అనంత మహేష్, గొడ్ల రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

సీపీఐ(ఎం) గెలుపుతోనే భద్రాచలం అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అన్నారు. భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపు కోసం ఎమ్మెల్యే కాలనీలో విస్తృతంగా ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ కుంజా బొజ్జి కృషి ఫలితంగా ఏర్పడినది బీసీ కాలనీ అని అన్నారు. కాలనీలో మౌలిక సదుపాయాలు రోడ్లు, కరెంటు, తాగునీరు, డ్రైన్లు ఏర్పాటు చేయడంలో కుంజా బొజ్జి ప్రత్యేక దృష్టి సారించారని, ఫలితంగానే ఎమ్మెల్యే కాలనీ అభివృద్ధి చెందిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధికి చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచి ఐదేళ్లు అయినా నేటి వరకు ఈ కాలనీ మొహం కూడా చూపించలేదని నేడు వచ్చి అభివృద్ధి చేస్తానని చెబుతూ ఓట్లు అడగడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నిరంతరం అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఐలూ జిల్లా అధ్యక్షులు యం.వి ప్రసాదరావు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నాదెల్ల లీలావతి, కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, సత్య, సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్ నారాయణ, శాఖ కార్యదర్శిలు డి.రామకృష్ణ, కనక శ్రీ, ప్రజానాట్యమండలి నాయకురాలు గౌతమి, సభ్యులు రుక్మిణి, లక్ష్మీకాంతా తదితరులు పాల్గొన్నారు.

రేగా గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తాం



నవతెలంగాణ-బూర్గంపాడు

రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రేగా కాంతారావును గెలిపించేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తామని బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వలదాసు సాలయ్య, మాజీ జెడ్పీటీసీ భూపల్లి నరసింహారావులు అన్నారు. బూర్గంపాడు మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు కావస్తున్నా దేశంలోనే దళిత జాతుల జీవితాలు మారలేదని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఎన్నో పోరాటాలు చేయటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి రూ.10లక్షలు అందించి దళితుల కుటుంబాలలో వెలుగు నింపారని వారు పేర్కొన్నారు. ఈ నెల 13న లక్ష్మీపురం గ్రామంలో ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పినపాక నియోజకవర్గని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి తద్వారా నియోజకవర్గంలో ఉన్న పదివేల ఐదువందల కుటుంబాలకు ఒకేసారి దళిత బంధు పథకాన్ని వర్తింప చేస్తానని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో చెక్కా నరసింహారావు, కుమ్మరపల్లి నాగరాజు, కోట జయరాజు, కాకాని రాంబాబు, బర్ల సత్యనారాయణ, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, కేసుపాక రామకృష్ణ, పున్నం తోకల నాగరాజు, వీరయ్య చంద్రశే ఖర్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

- సాధారణ పరిశీలకులు కలెక్టర్ గణేష్

నవతెలంగాణ-అశ్వారావుపేట

పోలింగ్ నాటికి కేంద్రాల్లో కల్పించాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అశ్వారావుపేట నియోజక వర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు కలెక్టర్ గణేష్ సెక్టోరల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సెక్టోరల్ అధికారులతో సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఇందులో ఎన్నికల అధికారి సెక్టార్ అధికారులకు బ్యాలెట్ పేపర్ అమర్చడం పై శిక్షణ ఇచ్చారు. అనంతరం అచ్యుతాపురం, నారంవారిగూడెంలోని పోలింగ్ కేంద్రాలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు సరిగా ఉండాలని ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియ పై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి, తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్, ఎంసీసీ అధికారి, ఎంపీడీఓ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్ భర్త మృతికి సీఐటీయూ నివాళి

నవతెలంగాణ-ఇల్లందు



పట్టణంలోని స్టేషన్ బస్తి 23వార్డు అంగన్వాడీ సెంటర్ మినీ టీచర్ శారద భర్త రాజు అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. సీఐటీయూ అంగన్వాడీ నేతలు మృతుడి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, కే.వెంకటమ్మ, మరియ, సంధ్య, యాకమ్మ, సోమలక్ష్మి, సుజాత, నాగమణి, అరుణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-టేకులపల్లి

మండలంలోని పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు బేతంపూడి సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించినట్లు సొసైటీ సీఈవో ప్రేమ చారి తెలిపారు. మండలంలోని టేకులపల్లి, బొమ్మనపల్లి, సంపత్ నగర్, బోడు గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖరీఫ్ 2023-2024 సంవత్సరంకు గాను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కామన్ గ్రేడ్ 2183, ఎ.గ్రేడ్ 2203, రేటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-జూలూరుపాడు

జులూరుపాడు, పాపకొల్లు, పి.నరసాపురం సబ్ స్టేషన్ పరిదిలో సబ్ స్టేషన్ మరమ్మతులు చేయుచున్నందున శనివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాయకు అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని జులూరుపాడు విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

కేటీఆర్ రోడ్ షోకు వేలాదిగా తరలి రావాలి

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 19వ తేదీన భద్రాచలం పట్టణంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోకు పార్టీ శ్రేణులు దుమ్ముగూడెం మండలం నుండి వేలాదిగా తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం లక్ష్మీనగరంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్ హ్యాట్రిక్ విజయం సాధించనున్నారని, ఆయనకు భద్రాచలం నుండి తెల్లం వెంకట్రావు గెలుపును కానుకగా ఇవ్వాలని, ఆదిశగా ఆయన గెలుపుకోసం మండలం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చే విధంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కోరారు. 19వ తేదీ ఉదయం 11 గంటలకు ఈ రోడ్ షో ప్రారంభం కానుందని ఆయనకు స్వాగతం పలికేందుకు అందరూ హాజరుకావలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు, దిశ సభ్యులు మట్టా వెంకటేశ్వరరావు (శివాజీ), అధికార ప్రతినిధి ఎండీ జానీ పాషా, ఉపాధ్యక్షులు తునికి కామేష్, అపకా వీర్రాజు, సర్పంచ్‌లు, సోడి జ్యోతి, కారం జయ, నూపా సుమిత్ర, సోడి కొండయ్య, భూక్యా చందు, వెంకటేశ్వర్లు, గుండి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు, సోడి తిరుపతిరావు, మడకంరామారావు, పుసం ధర్మరాజు, బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోరం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

- గెలుపు తథ్యం : సర్పంచ్

నవతెలంగాణ-ఇల్లందు

ఇంద్రానగర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తూ సర్పంచ్ పాయం లలిత, ఎంపీటీసీ మండల రాము, ఉప సర్పంచ్ ఎల్లయ్యలు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలలో మంచి స్పందనతో ప్రతి ఓటరు ఈసారి తప్పకుండా కోరం కనకయ్య ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని అన్నారు. గెలుపు తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లయ్య, వార్డు సభ్యులు కాకటి రమిత, ఇస్లావత్ నరేష్, కాంగ్రెస్ నాయకులు బండి ఆనందరావు, ఎండి సలీం, శెట్టి రమణయ్య, ముద్దంగుల శీను, రాంబాబు. ముద్దంగుల శ్రీను, పేరాల విశాలాక్షి, ఈ సం పుష్పలత, లలిత, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

- వాహన దారుడు మృతి

నవతెలంగాణ-అశ్వారావుపేట

ద్విచక్రవాహనాన్ని లారీ ఢీ కొన్న ఘటనలో శుక్రవారం ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై పీ.శ్రీకాంత్ కథనం ప్రకారం.. మండలంలోని నారంవారిగూడెం కాలనీకి చెందిన గంటా ఉమామహేశ్వరరావు (46) అశ్వారావుపేటకు తన ద్విచక్ర వాహనం పై వచ్చి కిరాణ సామగ్రి కొనుగోలు చేసి స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో స్థానిక వ్యవసాయ కళాశాల సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికు తరలించి పోస్టు మార్టం జరిపించారు. మృతుడి కుమారుడు రాంసుధీర్ చేసిన లిఖిత పూర్వక ఫిర్యాదుతో నల్గొండకు చెందిన లారీ డ్రైవరు బైరుస్వామి పై కేసు నమోదు చేసి లారీను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

మధిర : మధిర శాసనసభ స్థానానికి జరగనున్న ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియలో ప్రధాన భూమిక పోషించనున్న ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును శుక్రవారం ఎన్నికల పరిశీలకుడు కానారామ్ పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి జి.గణేష్‌తో కలిసి ఖాజీపురంలో స్ట్రాంగ్ రూమును పరిశీలించిన ఆయన అనంతరం మండలంలోని పలు సమస్యాత్మక గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, బూతు స్థాయి యంత్రంగానికి ఆయా ప్రాంతాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏర్పాట్లపై సూచనలు చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ

నవతెలంగాణ-కామేపల్లి



గోవిందరాల ఎంపిటిసి సునిత లక్ష్మీ నారాయణ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి శుక్రవారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితోపాటు బర్లగూడెం జోగుగూడెం గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వార్డు మెంబర్లు మరికొందరు బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం లేకపోవడం, గౌరవం లేకపోవడంతో కాంగ్రెస్‌లో చేరినట్టు ఎంపిటిసి తెలిపారు. మాజీ ఎంపీపీ జర్పుల.లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో జోగూడెం గ్రామంనుండి బిఆర్ ఎస్ వార్డుమెంబర్‌తో పాటు మరికొందరు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంరెడ్డి. గోపాల్‌రెడ్డి, ముప్వా అజయ్ బాబు, మేకల మల్లిబాబు యాదవ్, ఏపూరి మహేంద్ర కుమార్, ఫత్తేఆహ్మాద్ జర్పుల లక్ష్మణ్, జర్పుల. రవిందర్, భీముడు, మండల పరిధిలోని ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లోస్ పర్వతాన్ని...

మొదటిపేజీ తరువాయి

దేశ పతాకాన్ని ఎగరవేయాలన్నారు. అనంతరం విఎం బంజర్ రింగ్ సెంటర్ నందు విద్యార్థులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగరవేసుకుంటూ ర్యాలీ నిర్వహించి మోతి కుమారును రిటైర్డ్ టీచర్ గోపిశెట్టి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేడా రామారావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్, అరుణోదయ స్కూల్ ప్రిన్సిపాల్ బోడపుట్ల శంకర్, లయన్స్ క్లబ్ సభ్యులు వేముల నరసింహారావు, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కమిటీ సభ్యులు సమీరా, మంజుల, సుమతి, స్నేహ, జీవన, వియం బంజర్ మాజీ సర్పంచ్ మంగు నాయక్, నర్సారెడ్డి, రాము మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుండె సంబంధిత వ్యాధులను

ముందుగా గుర్తించి, వైద్యం అందించాలి

- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.వి.ఎల్.శిరీష

- డీఈఐసీ సెంటర్‌లో 56 మంది పిల్లలకు గుండె పరీక్షలు

నవతెలంగాణ-కొత్తగూడెం



పిల్లల్లో గుండెకు సంభందించిన వ్యాధులను ముందే గుర్తించి వైద్యం అందించాలనే సంకల్పంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆర్బీ.ఎస్.కె. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రామవరం మాత, శిశు ఆరోగ్య కేంద్రంలోని డీఈఐసి సెంటర్‌లో అపోలో ఆసుపత్రికి చెందిన చిన్న పిల్లల గుండె వైద్య నిపుణులతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.వి.ఎల్.శిరీష ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 56 మంది పిల్లలకు గుండె పరీక్షలు నిర్వహించగా ఇందులో 27 మంది పిల్లల్లో గుండె సంభందింత వ్యాధులు ఉన్నట్లు గుర్తించి వారిని అత్యాధునిక వైద్యం కోసం తరలించాలన్నారు. ఈ శిభిరంలో మాత, శిశు ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ కుమార స్వామి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాధ మోహన్, హెచ్ఓడి, డాక్టర్.విరాబాబు, ఆర్.ఎం.ఓ, డాక్టర్ పుష్పలత, జి.జి.హెచ్, డాక్టర్ బాలాజీ, పిఓ.సి.హెచ్ఐ, ఆర్.బి.ఎస్. కె.నాగభూషణం, సిహెచ్ఓ, అపోలో ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్.అమోల్ పిల్లల గుండె వైద్య నిపుణులు, డాక్టర్.రంగనాథ్, డాక్టర్.సతీష్, పిల్లల వైద్యులు, అభిషేక్ అసిస్టెంట్ మేనేజన్, ఆర్.బి.ఎస్.కె సభ్యులు, డి.ఐ.సి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బంద్

వైరాటౌన్ : వైరా పట్టణంలో ఈరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ మరమ్మతులు నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జెడ్పీ సీఈవో

ముదిగొండ : మండల పరిధిలో కట్టకూరు, సీతారాంపురం, ముదిగొండ, సువర్ణాపురం, ధనియాలగూడెం, వల్లాపురం, వనంవారికిష్టాపురం, అమ్మపేట గ్రామాల్లో ఎన్నికల పోలింగ్ బూత్లను శుక్రవారం జడ్పీ సీఈవో వివి అప్పారావు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. ఓటర్లకు ఓటర్ల స్లిప్లను త్వరగా పంపిణీ చేయాలన్నారు. ఓటర్లకు ఓటింగ్ తేదీ, సమయం గోడ రాతలు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని జడ్పీ సీఈఓ వివి అప్పారావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విడివి అశోక్ కుమార్, ఎంపిఓ పి.సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **THAMMINENI VEERABHADRAM,** 2-2-25/A/1, FLAT NO.504, DD COLONY, AMBERPET, HYDERABAD -13

Name of political party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST)** (Independent candidates should write "Independent" here)

Name of Election : TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023

***Name of Constituency : PALAIR- 113**

I, **THAMMINENI VEERABHADRAM** a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Judicial First Class Magistrate at Nidamanoor, Nalgonda District	76/2017 (Case in PT vide CC No.37/2019)	Pending	143, 188, 341 R/W 149 IPC PS: Vijayapuri(T)
2	2-Addl. Judl. Magistrate of first class, Bhuvanagiri	230/2017 (PT vide CC No 1329/17)	Pending	341,118 IPC PS: BHONGIR TOWN

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
THAMMINENI VEERABHADRAM

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : PITTALA ARJUN, **MANCHIKANTI BHAVAN, RAMA TALKEES ROAD, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DIST- 507101**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **ASWARAOPETA (ST) - 118**

I, PITTALA ARJUN **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	First Addl. Judicial First Class Magistrate at Kothagudem	229/21 (PT, vide CC No.1392/21)	Pending	188, 269, 270 R/w 149 IPC – PS: Aswaraopet
2	First Addl. Judicial First Class Magistrate at Kothagudem	9/20 (PT, vide CC No.1179/22)	Pending	341, 143, 283 R/w 149 IPC – PS: Aswaraopet
3	First Addl. Judicial First Class Magistrate at Kothagudem	203/19 (PT, vide CC No.1169/22)	Pending	143, 341, 506, R/w 149 IPC - PS: Aswaraopet
4	First Addl. Judicial First Class Magistrate at Kothagudem	64/20 (PT, vide CC No.1661/22)	Pending	341, 143, 283 R/w 149 IPC – PS: Aswaraopet

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
PITTALA ARJUN

స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-ఖమ్మం

స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కమీషనర్, సర్దార్ పటేల్ స్టేడియంలో వాకర్స్, క్రీడాకారులకు ఓటుహక్కుపై చైతన్యం కల్గించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కని అన్నారు. ఓటర్ జాబితాలో పేరు ఉండి, ఎపిక్ కార్డు రానివారు, వారి గుర్తింపు ధ్రువీకరణ చూపి ఓటు వేయవచ్చన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారులకు తెలపాలన్నారు. కమీషనర్ ఈ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగారు. సంతకాల ప్రచారంలో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు అదనపు బ్యాలెట్ యూనిట్లు

ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ. గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మం

ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అదనపు బ్యాలెట్ యూనిట్లు జిల్లాకు శుక్రవారం చేరుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ జెడ్పి కాంప్లెక్స్‌లోని ఇవిఎం గోడౌన్ వద్ద అదనపు బ్యాలెట్ యూనిట్లని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కంటెయినర్ నుండి తీసి, గోడౌన్‌లో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ అభ్యరులను బట్టి అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం కాగా, ఎన్నికల సంఘం వారు 894 బ్యాలెట్ యూనిట్లను పంపించినట్లు తెలిపారు. ఈ బ్యాలెట్ యూనిట్లను ఫస్ట్ లెవల్ చెకింగ్ చేసిన అనంతరం ర్యాండమైజేషన్ చేపట్టి, నియోజకవర్గాలకు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమలరావు, బిజెపి ప్రతినిధి జిఎస్ఆర్‌పి. విద్యాసాగర్, సీపీఐ(ఎం) ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. కృష్ణ, టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

19న నెలనెల వెన్నెల

ఖమ్మం : ఈ నెల 19వ తేదీ సాయంకాలం 6 గంటలకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నెలనెలా...వెన్నెల 76వ నెల కార్యక్రమం ఉంటుందని అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్, కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల కార్యక్రమాలలో భాగంగా మణికంఠ ఆర్ట్స్ కొండేవారం వారి కొత్త తరం కొడుకులు నాటిక ప్రదర్శన ఉంటుందని, ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు కావ్య చంద్ యాలముడి, నాట్య మయూరి కుమారి మీనాలకు అభినందన సత్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ వి.పి గౌతమ్, ఆత్మీయ అతిథులుగా స్పెషల్ క్లాస్ సివిల్ కాంట్రాక్టర్ మహమ్మద్ అజీజ్ పెట్రోల్ బంక్ డీలర్ మోత్కూరి గోపాలరావు, పెట్రోల్ బంక్ డీలర్ కట్టా కృష్ణార్జునరావు, హెచ్ పి ఉమ్మడి ఖమ్మం జిల్లా సివిల్ సేల్స్ మేనేజర్ సమ్మయ్య, పెట్రోల్ బంక్ డీలర్ గొల్ల జనార్దన్‌రావు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత నాగబత్తిని రవి తదితరులు హాజరవుతారని తెలిపారు. నగర ప్రజలు కళాకారుడు కళాభిమానులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-తల్లాడ

మండల పరిధిలోని కుర్నవల్లి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సుందర్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుర్నవల్లి కలకోడిమ గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారుల సహకరించాలని కోరారు.

బీఆర్ఎస్‌కు 'తమ్మారపు' రాజీనామా

నవతెలంగాణ-బోనకల్



మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తమ్మారపు వెంకటేశ్వర్లు బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం విలేకరులకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో సామాన్య ప్రజలకు ఉపయోగకరంగా ఉందన్నారు కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలకు ఆకర్షితులై తాను కాంగ్రెస్‌లో త్వరలో చేరనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు కారేపల్లికి విద్యుత్ సరఫరా నిలిపివేత

కారేపల్లి : కారేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని కారేపల్లి, రామలింగాపురం గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు. సబ్ స్టేషన్‌లో 11 కేవీ కారేపల్లి టౌన్ ఫీడర్ లైన్‌లో మరమ్మత్తులు, లైన్‌లో కొత్త ఏబీ స్విచ్ వేసే పనులు దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-చింతకాని

చిన్న మండవ మున్నేటి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను చింతకాని ఎస్ఐ రాజేందర్ శుక్రవారం పట్టుకున్నారు. మున్నేటి నుంచి రాత్రి సమయంలో ఇసుక తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ దెందుకూరులో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర

సిపిఐ (ఎం) మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మధిర మండలం దెందుకూరు గ్రామంలో పార్టీ నాయకులు మద్దాల ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక నాయకుడు, పేదల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు ప్రశ్నించే గొంతుక సీపీఐ (యం అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ ను సుత్తి కొడవలి నక్షత్రం పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : MACHARLA BHARATHI, **SUNDARAYYA BHAVAN, NSP COLONY, KHAMMAM - 507002**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **SATHUPALLI (SC) - 116**

I, MACHARLA BHARATHI **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	MADHIRA COURT	19/2018	Pending	143, 448, 427, 186 R/W 149 IPC

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d

MACHARLA BHARATHI

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : BHUKYA VEERABHADRAM, **BODIPUDI VENKATESHWARA RAO BHAVAN, CPI(M) OFFICE, SUNDARAYYA NAGAR, WYRA, KHAMMAM DIST.**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **WYRA(ST) - 115**

I, BHUKYA VEERABHADRAM **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A)PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	II Addl. JFCM, Khammam	CRIME NO.79/ 2007, (CC NO.227/18)	Pending	447, 448, 149 IPC, Section 3 and 4 of Land grabbing act PS: Khanapuram haveli

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d

BHUKYA VEERABHADRAM



సీపీఐ(ఎం) గెలుపు అభివృద్ధికి మలుపు

మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు

నవతెలంగాణ - దుమ్ముగూడెం

భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం చట్టసభల్లో ప్రశ్నించేందుకు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబురావు అన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలోని ఎం.కాశీనగరం, చిన్న నల్లబల్లి, పెదనల్లబల్లి, కే.లక్ష్మీపురం, గౌరారం, పైడి గూడెం, తోగ్గూడెం, సుబ్బాపురం, బురద మడుగు, చింతగుప్ప, కొత్త జిన్నెల గూడెం గ్రామాలలో పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మీడియం బాబురావు మాట్లాడుతూ...భద్రాచలం నియోజక వర్గంలో గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని తునికాకు బోనస్ చెల్లించాలని, ఆదివాసీ హక్కులు చట్టాలు అమలు చేయాలని అనేక ఉద్యమాలకు పోరాటాలకు సీపీఐ(ఎం) నాయకత్వం వహించిందని తెలియజేసారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలని, భద్రాచలం నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని నీతి నిజాయితీగా ప్రజల పక్షాన మాట్లాడే పోరాడే కారం పుల్లయ్య కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మర్మం చంద్రయ్య, గిరిగాని పద్మ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బి రమేష్, మండల కమిటీ సభ్యులు యలమంచి శ్రీనివాసరావు (శీను బాబు) కటోజు గోవర్ధన్, పూసం శిల్పకుమార్, సర్పంచ్‌లు మీడియం జయ, కనకదుర్గ, మడి రాజేష్, ఉప సర్పంచ్ గుడ్ల రామ్మోహన్ రెడ్డి, దండగల లక్ష్మణ్ ,కల్లూరి లక్ష్మయ్య, బైరెడ్డి సతీష్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేద్దాం.. వనమాకు పట్టం కడదాం...

- **సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌నే ఆదరించాలి**
- **బీఆర్ఎస్ అభ్యర్థి వనమా**

నవతెలంగాణ-పాల్వంచ



నిరుపేదల కన్నీళ్లు తుడిచి.. బాధలు తీర్చిన బీఆర్ఎస్ పార్టీకి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అండగా ఉండాలని కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచ రూరల్ మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు ఎడవల్లి కృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని చంద్రాల గూడెం, తుమ్మల గూడెం, రేగుల గూడెం, మామిడిగూడెం, కొత్త గుంపు, బంజర, మల్లారం, నరసింహసాగర్, లక్ష్మీదేవి పల్లి, కొత్తూరు, ఉల్వనూరు, మందడదేర కలపాడు, మొండికుంట, కారేగట్టు, సారేకల్లు, ప్రభాత్ నగర్ (రెడ్డిగూడెం) లలో ప్రచారాన్ని నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించి భారత రాష్ట్ర సమితికి మద్దతు ప్రకటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యా వైద్య, సామాజిక రంగాలలో తెలంగాణ ప్రజలు అత్యున్నత స్థానానికి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ ఫలాలు ప్రతి ఇంటికి వస్తున్నాయని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. నడకదారి లేని గ్రామాలు, కానరాని ప్రగతి చక్రాలు, శిథిలావస్థకు చేరువలో సాగునీటి పథకాలు, వేసవి వచ్చిందంటే ఇబ్బందిపడే పల్లెలు, ఆసరా లేక ఆకలితో అలమటించే అభాగ్యులు ఇదంతా రాష్ట్రం ఏర్పడకముందని, తెలంగాణ ఆవిర్భవించిన తరువాత ఇంటింటికి భగీరథ జలాలు, మిషన్ కాకతీయతో పైర్ల, పచ్చదనం, ఇళ్ల ముంగిట ధాన్యం రాశులు ఇది ప్రస్తుత పరిస్థితి పదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధితో పాటు తలసరి వృద్ధి, స్థూల సంక్షేమ ఉత్పత్తి పెరుగుదల నమోదైందని ఎమ్మెల్యే వనమా పేర్కొన్నారు. రైతులు బాధ పడకూడదనే ఉద్దేశంతో భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతుబీమా వంటి అనేక వినూత్న పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని కేసీఆర్ సహకారంతో ఒక బంగారు తునకగా మార్చే బాధ్యత నాది అని వనమా పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో దేవుడి దయ, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మరొకసారి కేసీఆర్ ఆధ్వర్యంలో పనిచేసే అవకాశం కల్పించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల్లో భారాస నాయకులు, కార్యకర్తలు, జోరుగా హుషారుగా డప్పులు, బాజా భజంత్రీలు, యువకుల కేరింతలతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రచారానికి మద్దతు తెలిపారు.



పాలేరుగడ్డపై గులాబీ జెండా ఎగరటం ఖాయం

బీఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



ఈనెల 30న తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుతో పాటు పాలేరు నియోజకవర్గంలో తన గెలుపు ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పైనంపల్లి, ధరావత్ తండా, లాల్ తండ, జూపెడ, బంధం పల్లి, బీరోలు, ఏలువారిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కందాళకు గ్రామ గ్రామాన మహిళలు మంగళహారతితో కుంకుమ తిలకం దిద్ది ఘనంగా నీరాజనం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రం ఏమీ అభివృద్ధి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం వచ్చిక ఎన్నో అభివృద్ధి ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు ఏర్పాటు చేసిందనన్నారు. కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి దీవించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, సర్పంచులు వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణ రెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కోట అశోక్‌రెడ్డి, సర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి, లంజేపల్లి మోహినమ్మ వెంకన్న, ఆలస్యం నాగేశ్వరరావు, ఎంపీటీసీ ధరావత్ శంకర్, బీరోలు ఎంపీటీసీ ఏనుగుల మాలతి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



కందాళ గెలుపు కోసం కుటుంబ సభ్యుల ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం మండలంలోని మంగళగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ సతీమణి విజయమ్మ, కూతురు దీప్తిలు ఇంటింటి ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటు వేసి కందాళ ఉపేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, సొంత నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కందాళను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యండపల్లి రాధిక, ఎంపీటీసీ సైదాబీ, నాయకులు రవి, ఉపేందర్, సోందు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

- **సండ్రను అధిక మెజార్టీతో గెలిపించండి**
- **ఎంపీ నామా నాగేశ్వరరావు**
- **తెలుగుదేశంలో చివరి కంటూ పని చేసింది నేనే**
- **బీఆర్ఎస్ సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య**
- **తెలుగుదేశం జెండాలతో సండ్రకు స్వాగతం**
- **గ్రామ గ్రామాన ప్రజలు నీరాజనం**

నవతెలంగాణ-కల్లూరు



కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అభివృద్ధి కోసం ఏనాడు పార్లమెంట్లో నోరు తెరవని ఎంపీలు ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి తమతోనే సాధ్యమని చెప్పే మాయమాటలు నమ్మి కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే మరోసారి మోసపోయినట్లేనని పార్లమెంట్ పక్ష బీఆర్ఎస్ నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రబోయినపల్లి, చండ్రు పట్ల, ముగ్గు వెంకటాపురం, పేరువంచ, కొర్ల గూడెం, నారాయణపురం, గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో సండ్రకు మహిళలు పెద్ద ఎత్తున పూలజల్లుతూ హారతులు పడుతూ ఘన స్వాగతం పలికారు. అన్ని గ్రామాల్లో కూడా ప్రజలు భారీ సంఖ్యలోనే సభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకాలు ప్రవేశపెట్టకుండా ఒక తెలంగాణలోనే ఆరుగ్యారెంటీలంటూ తెలంగాణ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆలోచించారు. వారు పాలించే రాష్ట్రాల్లో ఈ పథకాల అమలు చేసి ఉంటే అక్కడ ప్రజలు సంతోషించే వారే అని ఎద్దేవా చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చూసి ఓర్వలేకనే ప్రజలను పక్కదారి పట్టించే అందుకే కాంగ్రెస్ మాయమాటలు చెబుతుందని ఆరోపించారు. ఒకప్పుడు తామంతా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నామని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలహీనపడటంతో ప్రజాసేవ చేయటం కోసమే బీఆర్ఎస్‌లో చేరామని తెలుగు దేశం పార్టీకి గాని చంద్రబాబు నాయుడుకి కానీ ఎవరు వ్యతిరేకత వ్యతిరేకులం కావని స్పష్టం చేశారు.

కొందరు కావాలనే తెలుగుదేశం పార్టీని వాడుకునేందుకు మాపై బురద చల్లుతున్నారని ఆరోపించారు. ఎప్పుడు ప్రజల పక్షాన ఉండి ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసే వెంకటవీరయ్యని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు ఏ పదవి అనుభవించలేదు : సండ్ర

తెలుగుదేశం పార్టీలో ఉండగా మంత్రి పదవి కానీ ఏ పదవి అనుభవించలేదని, అన్ని పదవులు అనుభవించిన వారు ఇప్పుడు మళ్ళీ తెలుగుదేశం పార్టీ సహకారంతోనే అందల ఎక్కాలని చూస్తున్నారని పరోక్షంగా తుమ్మల నాగేశ్వరరావు అని బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. కొందరు కావాలని పనిగట్టుకొని విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. ప్రజల కోరిక మేరకే బీఆర్ఎస్ పార్టీలో చేరానని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి చేశానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో తీరని అవమానపరిచిందని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. అలాంటి పార్టీ నమ్మితే నట్టేట్లో ముంచుతుందని ఆరోపించారు. ప్రజలు సండ్ర వెంకటయ్య వీరయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పాలెపురామారావు, సర్పంచులు సింగిసాల పద్మ ప్రసాద్, గొల్లమందల ప్రసాద్, కువ్వారపు విజయ్‌రావు, అంకిరెడ్డి అనురెడ్డి, బైరెడ్డి నరసింహారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కిసర వెంకటేశ్వర్‌రెడ్డి, సింగి సాల ప్రసాద్, పుసులూరి శ్రీనివాసరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, వల్లపనేని రవికుమార్, వల్లభనేని శ్రీనివాసరావు, పొట్రూ కిరణ్, ప్రవీణ్, అంకిరెడ్డి వెంకటరెడ్డి, కొరకొప్పు ప్రసాద్, సిహెచ్ కిరణ్, పెడకంటి రామకృష్ణ, ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.